నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శుక్రవారం 10, ఫిబ్రవరి 2023 16 పేజీలు

లింగన్నా.. వెళ్లొస్తాం..

ముగిసిన పెద్దగట్టు జాతర

2లో...

గగ్గోలు పెడుతున్న రైతులు

వాతావరణంలో మార్పు అంటున్న అధికారులు

మందులు పిచికారీ చేసినా అదుపులోకి రాని తెగులు

నడిగూడెం, ప్రభాతవార్త

వాతావరణ పరిస్థితులు అనుకూలించకపోవడంతో ప్రతి ఏటా రైతులు నష్టపోతూనే ఉన్నారు. ఒక దశలో వ్యవసాయం భారంగా పరిణమించడంతో ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టిసారించాల్సిన పరిస్థితి నెలకొంది. ఒకవైపు తెగుళ్లు, మరో వైపు విద్యుత్ కోతలు రైతుల పాలిట శాపంగా పరిణమించాయి. జనం మూడు పూటలా అన్నం తింటున్నారంటే వెనుక రైతన్న శ్రమ వెలకట్టలేనిది. దేశానికి వెన్నుముక రైతు అని అంటారు. ఈ నేపథ్యంలో ఆరుగాలం కష్టించి వరి పంట

పండిస్తూ అందరికీ ఆహార ధాన్యాలను అందిస్తున్న రైతు ప్రతి ఏటా ఏదో ఒక ప్రతిబంధకంతో నష్టపోతున్నాడు. దేశంలో నూటికి 70 శాతం మంది వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న సంగతి తెలిసిందే.

2లో..

2లో...

రైతులు ఆయిల్ ఫాం సాగుకు ముందుకు రావాలి

జిల్లా కలెక్టర్ టి.వినయ్‌కృష్ణారెడ్డి

ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ

రైతులు వరి పంటనే కాకుండా లాభదాయకమైన ఆయిల్ ఫాం సాగుకు ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి నల్గొండ మండలం జి.కె అన్నారం గ్రామంలో ఆయిల్ ఫాం సాగు చేస్తున్న శ్యామల రైతు వ్యవసాయ క్షేత్రంను,కనగల్ మండలం చర్ల గౌరారంలో ఆయిల్‌ఫాం సాగు చేస్తున్న విజయనాథ్‌రెడ్డి రైతు యొక్క వ్యవ సాయ క్షేతాన్ని సందర్శించి ఆయిల్‌ఫాం పంటసాగు వివరాలు

2లో...

బిఆర్ఎస్‌ని గద్దెదించేందుకు రాబోయే అర్నెల్లె కీలకం

: జానారెడ్డి

త్రిపురారం, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

అప్రజాస్వామిక విధానాలతో ప్రజలకు మేలు చేయలేని రాష్ట్ర ప్రభుత్వాన్ని గద్దెదించేందుకు కార్యకర్తలు సన్నద్ధం కావాలని సిఎల్‌పి మాజీ నేత కుందూరు జానారెడ్డి అన్నారు. రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడోయాత్ర స్ఫూర్తితో పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి నిర్వహిస్తున్న హాత్స్-హత్‌జూడో యాత్రను గురువారం మండలంలో కంద్రంలో మండల పార్టీ అధ్యక్షుడు ముడిమాల బుచ్చిరెడ్డి అధ్వర్యంలో ప్రారంభించారు. అశేషంగా తరలివచ్చిన పార్టీ శ్రేణులతో అయన పాదయాత్రగా వచ్చి పార్టీ జెండాను అవిష్కరించారు. అనంతరం అయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై అవిశ్రాంతంగా పోరాటం చేసేందుకు గ్రామస్థాయిలో కార్యకర్తలు సన్నద్ధం కావాలన్నారు. పార్టీని పటిష్టపర్చడంతో పాటు ప్రభుత్వాన్ని గద్దెదింపేందుకు తాను ప్రారంభించిన ఈ యాత్రతో రాబోయే రెండు నెలలు కార్యకర్తలు ప్రతి ఇంటికి గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను తెలియజేసి ఇందిరమ్మ

గ్రామాల చరిత్రను తెలియజేయడమే సాహిత్య అకాడమీ లక్ష్యం

తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరు గౌరీశంకర్

నడిగూడెం, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలోని గ్రామాల చరిత్రను ప్రప ంచానికి తెలియజేయడమే తెలంగాణ సాహిత్య అకాడమీ ప్రధాన లక్ష్యమని

2లో...

వరి పైర్లకు అగ్గి తెగులు

(మొదటి పేజీ తరువాయి..)

ప్రధానంగా గ్రామాల్లో అధిక శాతం వ్యవసాయంపైనే ఆధారపడు తున్నారు. ఈ క్రమంలో పరిస్థితులు అనుకూలించకపో వడంతో వ్యవసాయం భారంగా పరిణమిం చిందని, పెట్టుబడులు పెట్టలేకపో తున్నామని, చివరకు అప్పుల పాలై భూములను అమ్ముకోవాల్సిన పరిస్థితి నెలకొందని రైతులు అంటున్నారు. ఈ ఏడాది యాసంగిలో కొందరు రైతులు ఆలస్యంగా వరి సాగు చేయడంతో వాతావరణంలో మార్పు ఫలితంగా అగ్గి తెగులు సోకింది. దీంతో రైతులు గగ్గోలు పెడుతున్నారు. నివారణ చర్యలు చేపడుతున్నప్పటికీ తెగులు అదుపులోకి రాకపోవడంతో ఆందోళన చెందుతున్నారు. గత వారం రోజులుగా మంచు తీవ్రంగా కురుస్తుంది. ఆ తరువాత ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. వాతావరణంలో వచ్చిన మార్పుల ఫలితంగా రోజు రోజుకు అగ్గి తెగులు వరి పైర్లకు వ్యాపిస్తుంది. పాలుపోని స్థితిలో రైతులు నివారణ చర్యల నిమిత్తం అధికారుల వద్దకు పరిగెడుతున్నారు. వ్యవసాయశాఖ అధికారులు క్షేత్ర పర్యటన నిర్వహించి పలు సూచనలు, సలహాలు ఇస్తున్నారు. అయినప్పటికీ పూర్తి స్థాయిలో అదుపులోకి రాకపోవడంతో ఆందోళన చెందుతున్నారు. వాతావరణ పరిస్థితుల ప్రకారం యూరియా, ఎరువులు తగిన మోతాదుల్లో వాడాలని అధికారులు రైతులకు సూచిస్తున్నారు. అధికారుల సూచనలు తీసుకున్న తరువాతనే నివారణ మందులను పిచికారీ చేయాలని పేర్కొంటున్నారు. అగ్గి తెగులును గుర్తించి ట్రీసైక్లోజెన్ మందును పిచికారీ చేయాలని, ఏ మోతాదులో మందును పిచికారీ చేయాలో రైతులకు సూచిస్తున్నారు. వ్యవసాయ బోర్లు, బావుల కింద అదునులోనే యాసంగిలో వరి సాగు చేశారు. అక్కడ అంతగా ఇబ్బంది లేదు. సాగర్ ఎడమ కాలువ కింద ఆలస్యంగా వరి సాగు చేయడంతో ఒక్కసారిగా వాతావరణంలో వచ్చిన మార్పులు ఫలితంగా అగ్గి తెగులు వ్యాప్తి ఊపందుకుంది. అధికారులు కూడా గ్రామాల్లో క్షేత్ర పర్యటన నిర్వహిస్తూ రైతు వేదికల్లో సదస్సులు నిర్వహించి తెగుళ్ల నివారణ చర్యలను సూచిస్తున్నారు. ఎకరానికి రూ. 10-15 వేలు పెట్టుబడి పెట్టినప్పటికీ పొట్ట దశలో ఉన్న వరి పైర్లకు అగ్గి తెగులు సోకడంతో పంట దిగుబడి తగ్గుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. విచక్షణారహితంగా మందులను పిచికారీ చేస్తే పంట మరింత దెబ్బతినే అవకాశాలు లేకపోలేదు. ఈ క్రమంలో పాలుపోని స్థితిలో రైతులు కొట్టుమిట్టాడుతున్నారు. ఈ యాసంగిపై రైతులు ఎంతో ఆశలు పెట్టుకున్నారు. ప్రభుత్వం సబ్సిడీలు ఎత్తివేసినప్పటికీ మేలు రకం వరి విత్తనాలను కొనుగోలు చేసుకుని వరి సాగు చేసిన సంగతి తెలిసిందే. ఇదిలా ఉండగా మరో వైపు విద్యుత్ కోతలు కూడా తీవ్రమయ్యాయి. వ్యవసాయ బోర్లు, బావులకు త్రీ ఫేజ్ విద్యుత్ సరఫరా సక్రమంగా ఇవ్వకపోవడంతో వరి పైర్లు ఎండిపోతున్నాయని రైతులు ఆందోళనలు కూడా చేపడుతున్నారు. పలు మండల కేంద్రాల్లో విద్యుత్ సబ్‌స్టేషన్ల ముందు రైతులు ధర్నాలు కూడా చేస్తున్నారు. ట్రాన్స్‌కో అధికారులు తమ చేతిలో ఏమీ లేదంటూ చేతులు దులుపుకోవడంతో రైతులు సందిగ్ధంలో పడ్డారు. ఇదే పరిస్థితి కొనసాగితే ఆశించిన పంట దిగుబడి వస్తుందా అనేది రైతుల్లో ప్రశ్నార్థకంగా మిగిలింది. పెట్టిన పెట్టుబడి కూడా పూడదంటున్నారు. రోజు రోజుకు వ్యవసాయ కనెక్షన్లు పెరిగిపోతున్నాయి. ఈ నేపథ్యంలో విద్యుత్ కోతలు రైతులకు శాపంగా పరిణమించింది. ఒక వైపు అగ్గి తెగులు, మరో వైపు విద్యుత్ కోతలు ఈ యాసంగిలో రైతులను తీవ్రంగా దెబ్బతీసే అవకాశాలు కనిపిస్తున్నాయి.

గ్రామాల చరిత్రను తెలియజేయడమే సాహిత్య అకాడమీ లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి..)

తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరు గౌరీశంకర్ అన్నారు. ఆయా గ్రామాలకు చెందిన చరిత్రను విద్యార్థులు, యువతతో సేకరించేందుకు సాహిత్య అకాడమీ, కాలేజ్ అండ్ కమీషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండలంలోని సిరిపురం, నడిగూడెం గ్రామాలను మన ఊరు - మన చరిత్రలో భాగంగా ఆయన గురువారం సందర్శించారు. గ్రామాల చరిత్రను అడిగి తెలుసుకున్నారు. నడిగూడెం, సిరిపురం గ్రామాలు సుదీర్ఘ చరిత్రను కలిగి ఉన్నాయన్నారు. గ్రామాలకు చరిత్ర ఉంటుందనే విషయాన్ని విద్యార్థులు, యువత గుర్తించి సమాచారాన్ని సేకరించి పుస్తక రూపంలో రాయాలని సూచించారు. గ్రామాల చరిత్ర గొప్పగా ఉంటే పాఠ్యాంశాలలో సైతం ప్రవేశపెట్టే అవకాశం ఉంటుందన్నారు. చరిత్రను పుస్తక రూపంలో తయారు చేసి బుక్‌ఫెయిర్‌లో ఏర్పాటు చేస్తే ఎంతో మందికి ఆయా గ్రామాల చరిత్రను తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు. ఆయా గ్రామాలకు పేరు ఎలా వచ్చింది, అక్కడ ప్రాముఖ్యతలు, దర్శనీయ స్థలాలు, చెప్పుకోదగ్గ విశేషాలు తదితర విషయాలను సేకరించి పుస్తక రూపంలో ప్రచురిస్తే భావితరాలకు ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు, యువకులతో ఆయన మాట్లాడారు. మన ఊరు - మన చరితకు సంబంధించిన వివరాలను విద్యార్థులతో సేకరించడం ఒక బృహత్తరమైన కార్యక్రమమన్నారు. విద్యార్థులు ఇది ఒక వరంలా భావించాలన్నారు. ఎంతో గొప్ప చరిత్ర కలిగిన నడిగూడెం వివరాలను సేకరించడం గొప్ప అనుభూతి అన్నారు. స్థానిక కోటలో రీసెర్చి స్కాలర్స్ కొరకు నిర్వహిస్తున్న గ్రంధాలయాన్ని పరిశీలించారు. సిరిపురం ఉన్నత పాఠశాలను సందర్శించి చరిత్రను తెలుసుకున్నారు. పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రధానోపాధ్యాయుడు యలమర్తి శౌరి, ఉపాధ్యాయులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్లు వేముల వెంకటేశ్వర్లు, నిర్మల, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు ఖలీల్ అహ్మద్, ఎంఈవో సలీం షరీఫ్, సర్పంచ్ మొక్కా లక్ష్మీవీణ భిక్షపతి, ఎంపిటిసి జ్యోతి, దున్నా శ్రీనివాస్, చలపతి, గుండు విజయరామారావు, వెంకటాచారి, లింగయ్య, నవీన్‌కుమార్, సతీష్, వినయ్, చారి పాల్గొన్నారు.

విద్యుత్ కోతలు ఎత్తివేయాలి

టేకులపల్లి,ప్రభాతవార్త:

విద్యుత్ కోతలు ఎత్తి వేయాలని సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా గురువారం సబ్ స్టేషన్ ముందు గురువారం ధర్నా నిర్వహించారు. ఆనంతరం వినతిపత్రం అందజేశారు. ధర్నాను ఉద్దేశించి జిల్లా నాయకులు డి.ప్రసాద్, మండల కార్యదర్శి ధర్మపురి వీరబ్రహ్మచారిలు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 24 గంటలు కరెంటు ఇస్తున్నమని ప్రచారం చేసుకుంటూ 24 ంగల కరెంటు కటింగ్ ఇస్తున్నారని, ఎద్దేవ చేశారు. విద్యుత్ కోతల వలన రైతాంగం ఇతర కుటీర ప్రరిశ్రమలు తీవ్ర ఇబ్బందలను ఎదుర్కోం టున్నారని అన్నారు. గ్రామీణ ప్రాంతంలో రైతాంగం వరి,మొక్కజోన్న ,మిర్చి త ఓటలకు నీరును

కట్టుకోవాలంటే కరెంటు ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో అర్థం కాని పరిస్థితిలో ఉన్నదని అన్నారు. రైతాంగం తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్న నేపథ్యంతో ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం24 గంటల కరెంటును సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రజలకు అదనంగా విధించిన ఎసిడి బిల్లులను ఉపసంహరించుకుంటున్నట్లు విద్యుత్‌శాఖ అధికారులు ప్రకటించారని దాన్ని తక్షణమై అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఇప్పటికే ఏసిడి పేరుతో వసూలు చేసిన డబ్బులను తిరిగి చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా మండల నాయకులు జర్పులా సుందర్, భూక్య పంతులు, భూక్య లాల్య, బానోవత్ లింగ, ఈసం రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఖబరస్తాన్‌కు స్థలం కేటాయించాలంటూ రాస్తారోకో

వైరా, ఫి|బవరి09,|ప్రభాతవార్త:

వైరా మండలంలోని రెబ్బవరం గ్రామంలో ఖబరస్తాన్‌ను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం స్థలం కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఆ గ్రామంలోని వైరా-మధిర ప్రధాన రహదారిపై ముస్లిం సోదరులు గురువారం రాస్తారోకో నిర్వహించారు. సుమారు గంటసేపు రాస్తారోకో నిర్వహించడంతో వైరా-మధిర రోడ్డుపై ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగింది. దశాబ్దాలుగా రెబ్బవరం గ్రామంలో ఖబరస్తాన్ లేకపోవడంతో మృతి చెందిన ముస్లిం మృతదేహాలను ఆ గ్రామంలో చెరువు కట్టపై ఖననం చేస్తున్నారు. గ్రామంలో ఇప్పటివరకు గెలిచిన సర్పంచ్‌లు, ఎంపిటిసిలతో పాటు ఉన్నతాధికారులకు ఎమ్మెల్యేకు వారు అనేకసార్లు తమ సమస్యను తెలిపారు. రెబ్బవరం గ్రామంలో ప్రభుత్వ భూమి ఉన్నప్పటికీ అధికారులు, ప్రజాప్రతినిధుల పట్ల స్థలం కేటాయించలేదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న వైరా ఎస్సై శాఖమూరి వీరప్రసాద్ వెంటనే రెబ్బవరం గ్రామానికి వెళ్లి ముస్లిం పెద్దలతో మాట్లాడి సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇవ్వడంతో వారు ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు షేక్ లాల్‌బాషా, షేక్ సిరాజ్‌ఉద్దీన్, షేక్ అంకుష్, షేక్ మదార్, షేక్ లతీఫ్, షేక్ పీర్, షేక్ ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు.

లింగన్న... వెళ్లొస్తాం...

ముగిసిన పెద్దగట్టు జాతర

హుండీ లెక్కింపులో 24,65,700, ఇంకా కాయిన్స్ లెక్కబెట్టవలసి ఉంది

సూర్యాపేట, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:

గత ఐదు రోజులుగా జరుగుతున్న శ్రీ లింగమంతుల స్వామి పెద్దగట్టు జాతర 5వ రోజు గురువారం ముగిసింది. చివరి రోజు కూడా భక్తులు తండోపతండాలుగా తరలివచ్చారు. సాయంత్రం వరకు భక్తులు రాగా అనంతరం జన ప్రవాహం కొనసాగింది. రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ సలహాలు సూచనలతో జిల్లా అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తం అవుతూ ముందస్తు ప్రణాళికలను రూపొందించి జాతరను విజవంతం చేశారు. జాతరకు వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిత్యం పర్యవేక్షిస్తూ సహాయక చర్యలు చేపడుతూ భక్తులు ప్రశాంత వాతావరణంలో స్వామివారిని దర్శించుకునేలా అధికార యంత్రాంగం చర్యలు తీసుకున్నారు. జాతరను విజయవంతం చేసి అధికారులకు, సిబ్బందికి జిల్లా కలెక్టర్ అభినందించారు. అనంతరం హుండీ లెక్కింపులో ఇప్పటివరకు 24,65,700 రూపాయలు లెక్కింపు జరిగింది. ఇంకా కాయిన్స్ లెక్కబెట్టవలసి ఉంది కావున పూర్తి వివరాలు కాయిన్స్ లెక్కపెట్టిన తర్వాత ఇవ్వబడుతుందని ఈఒ తెలిపారు.

బిఆర్ఎస్ ప్రభుత్వానికి గద్దెదించేందుకు రాబోయే అన్నెల్లె కీలకం

(మొదటి పేజీ తరువాయి..)

రాజ్యస్థాపనకు కృషి చేయాలన్నారు. కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై ప్రజల్లో విసృత్త ప్రచారం చేసి వారి మాయ మాటలు నమ్మకుండా కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు కార్యకర్తలు కంకణబద్దులై పనిచేయాల న్నారు. పార్టీ నూతన గ్రామశాఖ, అనుబంధ సంఘాల బాధ్యులను పరి చయం చేశారు. అంతకు ముందు శివాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేతావత్ శంకర్‌నాయక్, రాష్ట్ర నాయకులు యడవెల్లి రంగశాయిరెడ్డి, ఎంపిపి అనుముల పాండమ్మ, జడ్‌పిటిసి భారతి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు గోపగాని మాధవి, వైస్ఎంపిపి అవిరెండ్ల మట్టయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు భాస్కర్‌నాయక్, నాయకులు అనుముల శ్రీనివాస్‌రెడ్డి, అలంపల్లి జానయ్య, అమరేందర్‌రెడ్డి, అనుముల వెంకట్‌రెడ్డి, ఎంపిటిసి గట్టు యాదగిరి, మందడి రమణారెడ్డి, పిబి శ్రీనివాస్, రవి, సంతోష్, కిషన్‌నాయక్, ఎస్‌కె హుస్సేన్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రైతులు ఆయిల్ ఫాం సాగుకు ముందుకు రావాలి

(మొదటి పేజీ తరువాయి..)

తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఉద్యానవన శాఖ అధికారులు, రైతులు ఆయిల్ ఫాం పంట యొక్క సాగు వివరాలు జిల్లా కలెక్టర్‌కు వివరించారు. జిల్లాలో ఆయిల్ ఫాం సాగు కు అనుకూలమైన నేలలు వున్నందున నీటి వసతి ఉన్న రైతులు రాష్ట్ర ప్రబుత్వం ఆయిల్ ఫాం సాగుకు మొక్కలు, ఎరువులు, డ్రిప్ పరికరాల కు కల్పిస్తున్న రాయితీ లు వినియోగించు కుని వరి పంటతోపాటు లాభదాయక మైన ఆయిల్ ఫాంసాగుకు ముందుకు రావాలని కోరారు.

కంటి వెలుగు శిబిరాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్....నల్గొండ పట్టణంలో ఓల్డ్ సిటీ గాంధీ పార్క్‌లో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని గురువారం జిల్లా కలెక్టర్ టి.వినయ్‌కృష్ణా రెడ్డి సందర్శించారు. శిబిరం నిర్వహణ తీరును నిశితంగా పరిశీలించారు. నేత్ర పరీక్షలు చేయించుకునేందుకు ప్రతి రోజు ఎంత మంది వస్తున్నారు, కంటి అద్దాలు, మందులు సరిపడా స్టాక్ అందుబాటులో ఉందా అని వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. శిబిరాల వద్ద అందుబాటులో ఉన్న సౌకర్యాలను పరిశీలించి, అధికారులకు సూచనలు చేశారు. శిబిరాలకు వచ్చే వారికి మెరుగైన సేవలందించాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట వైద్య సిబ్బంది ఉన్నారు.

ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

మఠంపల్లి ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి క్షేత్రంలోని శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో గురు వారం ప్రత్యేకపూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాది మంది భక్తుల నడుమ అర్చకులు శాస్రోక్తంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాలలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్ట పల్లిరావు,కార్యనిర్వ హణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మ నాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మిన ర్సింహామూర్తి, ఆంజనేయా చార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

రెండవ విడతకంటి వెలుగును ప్రారంభించిన ఎంపిపి

తిరుమలగిరి ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

తిరుమలగిరి మున్సిపాల్టీకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో డిఎస్‌పి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని తిరుమలగిరి ఎంపిపి నెమరుగొముల స్నేహలత, డిఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ కోటాచలం గురువారం ప్రారంభించారు. అనంతరంవారు మాట్లాడుతూ తెలంగాణ రా ష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరు పరీక్షలు చేయించుకొని అవసరం ఉన్న వారికి అద్దాలు, ప్రభుత్వం ఇచ్చే మందులు వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాల్టీ వైస్ చైర్మన్ ఎస్.రఘునందన్‌రెడ్డి, డాక్టర్ మల్లెల వందన, కౌన్సిలర్ హనుమంతు, కోక్యానాయక్‌తండా సర్పంచ్ హైమావతి రామోజీ, ఎంపిటిసి రంగమ్మ, సిహెచ్‌వో బిచ్చునాయక్, ఎంపిహో మారయ్య, క్యాంప్‌డాక్టర్ వాసవి, సమతారాణి, సూపర్‌వైజర్ రామచంద్రు, స్వరూపకుమారి, మున్సిపల్ మేనేజర్ ఖదీర్, ఆరోగ్యసిబ్బంది, ఆశకార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది తదితరులు పాల్గొనా ్నరు.

ఈనెల 17న బాలనాగమ్మ నాటకం

మఠంపల్లి ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

మహాశివరా త్రి పర్వదినం సందర్భంగా మండలంలోని యాతవాకిళ్ల గ్రామంలో శ్రీవెంకటేశ్వర నాట్యకళామండలి యాతవాకిళ్ల వారిచే బాలనాగమ్మ పౌరాణిక నాటకం ప్రదర్శించడం జరుగుతుందని మండలవ్యాప్తంగా ఉన్న కళాకారులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కళామండలి వారు విజ్ఞప్తి చేశారు. సతీష్, పాల్‌రాజు, పిల్లుట్ల వెంక టేశ్వర్లు, భద్రంరాజు రామారావు, షేక్ సైదులు, బత్తిని ధర్మయ్యగౌడ్, శాంతి (నర ్సరావుపేట), శైలజ (వరంగల్)ఉప్పు కృష్ణారావు, దోర్నాల శివ వివిధ పాత్రలలోనటించనున్నట్లు వారు తెలిపారు.

సోమప్ప జాతరకు ప్రచార రథాలు

నేరేడుచర్లరూరల్ ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

నేరేడుచర్ల మండలంలోని బూర్గులతండా గ్రామపంచాయితీ పరిధిలోని పవిత్ర మూసీనది ఒడ్డున ఉన్న శ్రీభృగు మాలిక సోమప్ప సోమేశ్వరాలయంలో ఈనెల 18వ తేదీన మహాశివరాత్రి జయప్రదానికి 3 రథాలతో ఐదు నియోజకవర్గాలలో ప్రచారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దొంతగాని వెంకటేశ్వర్లు, రాములు, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

పట్టపగలే ఇంటిలో చోరీ

- 25వేల నగదు, 4 తులాల బంగారం అపహరణ

నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

తాళం వేసిన ఇంటిలో పగలే చోరీ చేసి నగదు, బంగారం అపహరించిన సంఘటన గురువారం సాయంత్రం పట్టణంలో చోటు చేసుకుంది. ఎస్‌ఐ నవీన్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని వెంకట్రామ ధియేటర్ వీధిలో నివసిస్తున్న రేపాల జనార్ధన్ ఆయన సతీమణి ఊరి ళ్లకు స్వీట్లు తయారు చేసి దుకాణాలలో విక్రయిస్తుంటారు. దానిలో భాగంగానే దురాజ్‌పల్లి లింగమంతులజాతర వద్ద ఉన్న దుకాణాల యజమానికి స్వీట్లు పంపిణీ చేశారు. ఉదయం 10 గంటలకు ఇంటికి తాళం వేసి నగదు అడిగి తెచ్చుకోవడం కోసం ఇరువురు కలిసి వెళ్లారు. తిరిగి 3 గంటల సమయంలో ఇంటికి వచ్చి చూస్తే ఇంటి తలుపులు పగులగొట్టి బీరువా కింద పడవేసి తలుపులుతెరిచి ఉంది. బీరువాలో దాచుకున్న రూ.25 వేల నగదుతోపాటు రెండు చెవిదిద్దులు, చంప సగరాలు, ఉంగరం, 4 తులాల బంగారు ఆభరణాలు దొంగిలించుకు పోయినట్లు గుర్తించారు. వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించగా సంఘటనా స్థలాన్ని పరిశీలించి క్లూస్‌టీంను రప్పించి ఫింగర్ ప్రింట్ ్లను సేకరించారు. బాధితుడుజనార్ధన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు

మహిళ మెడలో బంగారపు గొలుసు అపహరించే యత్నం విఫలం ..

ఇంటిలో ఉన్న మహిళ మెడలోని బంగారపు

గొలుసును పట్ట పగలు గుర్తు తెలియని వ్యక్తి గుంజుకుపోయే ప్రయత్నం చేశాడు. దీంతో ఆమె ఎదురు తిరగడంతో ఫోన్ తీసుకొని పారిపోయిన సంఘటన నేరేడుచర్ల పట్టణంలో గురువారం చోటు చేసుకుంది. ఇంగ్లీష్ మీడియం పాఠశాల సమీపంలో నివసిస్తున్న మహిళ ఒంటరిగా ఉండటాన్నిగమనించిన గుర్తు తెలియని వ్యక్తి ధైర్యంగా ఇంటిలోకి వెళ్లి మెడలో ఉన్న గొలుసును గుంజుకుపోయే ప్రయత్నం చేశాడు. దీంతో ఆమె ప్రతిఘటించడంతో వెనుతిరిగి పోయే సమయంలో అక్కడే ఉన ్న ఫోన్‌ను తీసుకొని పరుగెత్తాడు.

ఘనంగా వివి ఉన్నత పాఠశాల వార్షికోత్సవం

మఠంపల్లి ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

మండలకేంద్రంలోని వివేకవర్ధిని ఉన్నతపాఠశాల, మాంట్‌పోర్ట్ పాఠశాల వార్షికోత్సవం గురువారం కన్నులపండువగా జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాలను కన్నులపండువగా అలంకరించారు. పాఠశాల ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బ్రదర్ వినోద్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా పాఠశాలలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. క్లాస్‌లలో ప్రథమ, ద్వితీయ స్థానాలలో నిలిచిన విద్యా ర్థులకు బహుమతులు అందజేశారు. గ్రామసర్పంచ్‌మన్నెం శ్రీనివాసరెడ్డి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విదా ర్థులు చదువులలో రాణించాలంటే ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్లాలని అప్పుడే ఉన్నత స్థితికి ఎదుగుతారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో శత్రునాయక్, చర్చిఫాదర్ మార్టిన్ పసల, పిండిప్రోలు రామచ ంద్రయ్య, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొనారు.

ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందించాలి

హుజూర్‌నగర్‌రూరల్ ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

ప్రభుత్వపథకాలు ప్రజలకు అందించాలని ఎంపిపి గూడెపు శ్రీనివాస్ అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యా ్యలయంలో పంచాయితీ కార్యదర్శులు, ఉపాధి అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. మండలంలోని గ్రామాలకు వచ్చిన ఈజిఎస్, ఎన్‌డిఎఫ్, సిడిపి, ఎంపిల్యాడ్స్, 15వ ఆర్థికసంఘం నిధులనుండి మంజూరు అయిన పనుల గురించి పూర్తిస్థాయిలో సమీక్షించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సిఎం కెసిఆర్ గ్రామీణ ప్రజలకు అనేకపథకాలు అందిస్తున్నాడన్నారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి శాంతకుమారి, మండల పంచాయతీ అధికారి ఎస్‌కె.మౌలానా, ఏఈఈ సాయిరాం, కెవి.నర్సిరెడ్డి, పంచాయితీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది, ఈజిఎస్ సిబ ్బంది పాల్గొన్నారు.

వైఎస్ఆర్ టిపి జిల్లా ఉపాధ్యక్షునిగా తిప్పన గోవర్ధన్‌రెడ్డి

నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షునిగా నేరేడుచర్ల మండలంలోని చిల్లేపల్లి గ్రామానికి చెందినతిప్పన గోవర్ధన్‌రెడ్డిని నియమిస్తూ ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు జల్లేపల్లి వెంకటేశ్వరరావు అధికారికంగా మంగళవారం ప్రకటించారు. ఈ సందర్భంగా గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధినేత షర్మిలమ్మ సారధ్యంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు జెవిఆర్ ఆధ్వర్యంలో పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలిపారు.

అక్రమ ఇసుక రవాణాను అడ్డుకోండి

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :

అక్రమ ఇసుక రవాణాకు సంబంధించిన ఆంధ్రప్రదేశ్ విజయవాడ నుండి తెలంగాణలోకి హైద్రాబాద్‌కు అక్రమ ఇసుక రవాణా వ్యక్తులపై ప్రభుత్వపరమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర లారీ అసోసియేషన్ యూనియన్ గురువారం డీసీసీబీ చైర్మన్ అండ్ టెస్కాబ్‌వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డికి అక్రమ ఇసుకపై వారి పలు సమస్యలపై గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డమీది రవీందర్‌గౌడ్, ఆలేరు మున్సిపల్ చైర్మన్‌వస్పరి శంకరయ్య, లారీ అసోసియేషన్ ఉప్పల్ అధ్యక్షులు ప్రతాప్‌రెడ్డి, పత్తివెంకటేష్, మహేష్‌గౌడ్, అశోక్‌యాదవ్, సంతోష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వడ్డెరుల ముందస్తు అరెస్టు

రాజపేట, ప్రభాతవార్త :

తెలంగాణ వడ్డెర సంఘం ఛలో అసెంబ్లీ ముట్టడి పిలుపు మేరకు గురువారం రాజాపేట వడ్డెర నాయకులను ఎస్సై శ్రీనివాసరెడ్డి ముందస్తు అరెస్టు చేశారు. గొల్లెన స్వామి (రాష్ట్ర కార్యదర్శి) గొల్లెన నర్సింహులు (మండల అధ్యక్షులు) గొల్లెన కనకయ్య (జిల్లా నాయకులు) , మండల నాయకులు గొల్లెన రవి, బోదాసు నర్సింహులు, గొల్లెన భిక్షపతి, వెంకటయ్య, సోములు, నర్సింహులు, నరేష్, చంద్రశేఖర్, ప్రశాంత్, చిన్న నాగరాజులను అరె చేశారు. ఇలాంటి అరెస్టులు ఎన్ని జరిగిన వడ్డెర పోరాటం ఆగదని వారన్నారు.

ఒరిజినల్ మెమో పొయినది

వివరాలు: మామిడి సాయిరాం తండ్రి నాగయ్య, గ్రామం: సోమవారం, మండలం: నేరేడుచర్ల, జిల్లా సూర్యాపేట నా పదవ తరగతి ఒరిజినల్ మెమో గ్రామం నుండి నేరేడుచర్లకు తేదీ: 30/01/2023 రోజున ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తుండగా పోయినది. ఎంఎం 0540945, హాల్ టికెట్ నెంబర్: 1327115656 దొరికిన వారు సంప్రదించండి: 967656190, 9052956869

ప్లీనరీని జయప్రదం చేయండి

హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

ఈనెల 22, 23 తేదీలలో దేశ రాజధాని ఢిల్లీలో జరగనున్న ఐఎన్‌టియుసి ప్లీనరీ సమావేశాలకు ఐఎన్‌టియుసి అనుబంధ కార్మిక సంఘాల నాయకులు ప్రతి ఒక్కరు పాల్గొని జయప్రదం చేయాలని రాష్ట్ర ఐఎన్‌టియుసి ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్నగౌడ్ పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలోని ఇందిరాభవన్‌లో జరిగిన ఐఎన్‌టియుసి కార్మిక సంఘ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ ప్లీనరీ సమావేశాలలో మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమ కార్యాచరణ చేపట్టేందుకు అని ఽ కార్మిక సంఘాలు ప్రకటించాయని తెలిపారు. అలాగే అసంఘటిత కార్మిక సంఘాలలో సుమారు 80లక్షల సభ్యత్వాలు కలిగిన యూనియన్ ఐఎన్‌టియుసి అన్నారు. ఈ సమావేశాలకు ఉమ్మడి నల్లగొండ జిల్లావా ప్తంగా ఉన్నటువంటి ఐఎన్‌టియుసి కార్మిక సోదరులందరు పాల్గొనాలని కోరారు. ఈ కార్య క్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్‌రావు, ఐ ఎన్‌టియుసి హుజూర్‌నగర్ నియోజకవర్గ అధ్యక్షుడు బెల్లంకొండ గురవయ్య గౌడ్, ప్రధా న కార్యదర్శి గుంటక కరుణాకర్‌రెడ్డి, హుజూర్‌నగర్ మండల అధ్యక్షుడు మేళ్ళచెరువు ముక్కంటి, పట్టణ అధ్యక్షుడు పాశం రామరాజు, ఎస్‌డి. ముస్తఫా, సలికంటి జానయ్య, చింతకాయల రాము, చప్పిడి సావిత్రి, ఆకారపు సుదర్శన్, కత్తుల రవీందర్, పున ్నయ్య, మల్లయ ్య, హుస్సేన్ తదితరులు పాల్గొనా ్నరు.

స్వామివారి పవళింపు సేవ

హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

స్థానిక శ్రీవేణుగోపాల సీతారామచ ంద్రస్వామి దేవస్థానంలో బ్రహ్మోత్స వాల సందర్భంగా గురువారం పవళింపు సేవ భక్తులను ఆనందింపజేసింది. ఫణిగిరి గట్టు నుంచి వచ్చిన స్వామివారికి ప్రాతఃకాలార్చనలు, పూజలు జరిపి సాయంకాలం ఆలయంలోని అద్దాల మండపంలో పవళింపు సేవలు నిర్వహించారు. సేవ చేసే ఊయలను పట్టు వస్త్రాలతో, పూలమాలలతో, పట్టుపరుపులతో అందంగా సిద్ధం చేశారు. స్వామివారిని, అమ్మవారిని ఊయలలో వేంచేసి జోలపాటలతో, లాలిపాటలను భక్తులు శ్రావ్యంగా గానం చేశారు. ఈ సందర్భంగా బ్రహ్మోత్స వాలకు సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కళాకారులను దేవాలయ ఈవో గుజ్జుల కొండారెడ్డి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు నరసింహాచార్యులు, భాస్కరాచార్యులు, వేదాంతం మోహనకృష్ణమాచార్యులు, గాయకులు కంబాల శ్రీనివాస్, దామోదరాచార్యులు, లక్ష్మినారాయణ, ఇందిర, సుజిత, మహిళలు,భక్తులు, అభివృద్ధి సమితి సభ్యులు పాల్గొన్నారు.

హామీలు అమలు పర్చడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలం: కుందూరు జైవీర్‌రెడ్డి

హాలియా, ప్రభాతవార్త. ఫిబ్రవరి 9:

ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు పరచడంలో బీఆర్ఎస్ ప్రభత్వం పూర్తిగా విఫలమైందని కుందూరు జైవీర్‌రెడ్డి అన్నారు. గురువారం హాలియా మున్సిపాలిటీ పరిధిలో 11వ వార్డు వీరయ్య నగర్‌లో భారత్ జోతో యాత్రలో భాగంగా గడప గడపకు ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి మరలా అవకాశం ఇవ్వాలని, కాంగెస్ పార్టీ ఉంటేనే ప్రతి పేదవాడికి పక్కా గృహాలు, రైతుకు పండించిన పంటకి సరైన మద్దతు ధర, సకాలంలో ఉద్యోగం నోటిఫికేషన్లు వస్తాయని ప్రజలకు తెలియజేశారు. బీజేపీ, బీఆర్ఎస్ ప్రభుత్వాలు ప్రజలను మభ్య పెడుతు న్నాయని విమర్శించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు కుందూరు వెంకట్‌రెడ్డి, కాకునూరి నారాయణగౌడ్, చింతల చంద్రారెడ్డి, కుందూరు రాజేందర్‌రెడిడ, గౌని రాజారమేష్‌యాదవ్, వెంపటి శ్రీనివాస్, కుక్కడాల అంజనేయులు, జూపల్లి శ్రీనివాస్, సైదులు, గడ్డం రమణయ్య, సుధాకర్, పాంపాటి శ్రీనివాస్, నకిరేకంటి సైదులు, బొంగరాల ఏసురాజు, చందునాయక్, సర్దార్‌ఖనాయక్, కుందూరు రాజేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం

ः జెడ్‌పీ వైస్ చైర్మన్

హాలియా, ప్రభాతవార్త. ఫిబ్రవరి 9:

ఏకే పౌండేషన్ చైర్మన్ అనిల్‌కుమార్ పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని జెడ్‌పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు అన్నారు. గురువారం అనుముల మండలం యాచారం గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన దివ్యాంగుడు కులుకులపల్లి కొండయ్యకి పౌండేషన్ చైర్మన్ అనిల్‌కుమార్ ట్రై సైకిల్‌ను పంపిణీ చేశారు. ఈసందర్భంగా



అనిల్‌కుమార్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేదలకు సేవలు అందించడం కోసమే ఏకేపౌండేషన్‌ను ఏర్పాటు చేసినట్లు ప్రతి నిరుపేదకు విద్య, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే తన ముఖ్య ఉద్దేవం అని అన్నారు. రానున్న రోజుల్లో ఏకే పౌండేషన్ సేవలను మరింతగా విస్తృతం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఇసురాజ్ ఈదయ్య, కోట వెంకన్నయాదవ్, ఇసురాజ్ శ్రీను, తుమ్మరగోటి అనితరమేస్, కిష్టాచారి, మల్లీఖార్జున్, శంకర్, గుంజ సుధాకర్, నాగిళ్ల అంజయ్య, బైరు లింగయ్య, దైద లింగయ్య, కటకం నాయ్య, నడ్డి పరమేష్, గ్రామ పెద్దలు, పౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ రోడ్డు డివైడర్ తొలగింపు

హాలియా, ప్రభాతవార్త. ఫిబ్రవరి 9:

హాలియా మున్సిపాలిటీ 11, 12 వార్డు ప్రజలు నిత్యం వెళ్లే రహదారి అయిన వీరయ్యనగర్(పాత నాగార్జున కాలేజీ బజార్) హాలియా సెంటర్‌కి వెళ్లాలన్నా, మిర్యాలగూడ రోడ్డుకు వెళ్లాలన్న, బస్టాండ్ వద్దకు వెళ్లి తిరిగి రావాల్సి వస్తుందని 11వ వార్డు కౌన్సిలర్ బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ వర్ర వెంకట్‌రెడ్డి, 12వ వార్డు కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ ఎన్‌హెచ్ 565 అధికారులను సంప్రదించి డివైడర్‌ను తొలగించాలని విజ్ఞప్తి చేశారు. దీంతో గురువారం కౌన్సిలర్లు ఎన్‌హెచ్ 564 సిబ్బంతి కలిసి డివైడర్‌ను తొలగించి ప్రజల రాకపోకలకు అంతరాయం లేకుండా ప్రమాదాలు గురి కాకుండా నిత్యం వెళ్లే విధంగా మార్గాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో నాగరాజు, రాంరెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సిడబ్ల్యుఎఫ్ఐ ఆల్ ఇండియా మహాసభలకు ప్రతినిధిగా యల్క సోమయ్యగౌడ్

హుజూర్‌నగర్ ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

అస ్సాం రాష్ట్రం గౌహతిలో ఈనెల 11 నుండి 13 వరకు జరగనున్న కన్‌స్ట్రక్షన్స్ వర్కర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా(సిడబ్ల్యుఎఫ్ఐ) 10వ మహాసభలను తెలంగాణ రాష్ట్రం తరపున హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన భవన నిర్మాణ్ణకార్మిక సిఐటియు అనుబంధ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యల్క సోమయ ్యగౌడ్ ప్రతినిధిగా ఎంపికైనట్లు ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు దశాబ్దాల పోరాట ఫలితంగా సాధించుకున్న 1979 వలస కార్మిక చట్టం, 1996 భవన నిర్మాణ కార్మిక చట్టం, 1998 సెన్స్ చట్టాలను పరిరక్షించుకునేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అనేక కార్మిక వ్యతిరేక చట్టాలకు, అలాగే నాలుగు లేబర్‌కోడ్‌లకు వ్యతిరేకంగా ఈ మహాసభలలో అన్ని రాష్ట్రాల ప్రతినిధులతో చర్చించి పోరాట రూపకల్పన తీరా ్మనాలు చేయనున్నట్లు తెలిపారు.

గ్రామపంచాయితీ అభివృద్ధిప్రణాళికపై అవగాహన సదస్సు

నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

2023-24 సంవత్సరంలో చేపట్టే గ్రామ పంచాయితీ అభివృద్ధి ప్రణాళికపై గురువారం మండలపరిషత్ కార్యాలయంలో ఎంపిపి లకుమళ్ల జ్యోతి బిక్షం అధ్యక్షతన సర్పంచ్‌లు, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ గ్రామ పంచాయితీ పరిధిలో కావలసిన అవసరాలపై ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్ వం నుండి వచ్చే నిధులతో పేదరిక నిర్మూలన కావలసిన అవసరాలపై నివేదికను సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో జడ్‌పిటిసి నర్సయ ్య, మండల ప్రత్యే ్క అధికారి జ్యోతిపద్మ, ఎంపిడివో శంకరయ్య, ఎంపివో విజయకుమారి, డిప్యూటి తహసిల్దార్ స్రవంతి, సర్పంచ్‌లు,పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఘనంగా గ్రీన్ డే

హాలియా, ప్రభాతవార్త. ఫిబ్రవరి 9:

హాలియా మున్సిపాలిటీలోని లక్ష్య ఉన్నత పాఠశాలలో విద్యార్తులచే గ్రీన్ కలర్ డేను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు గ్రీన్ కలర్ దుస్తులతో మొక్కల వేషాధారణలో వచ్చి ప్రదర్శించిన పలు సంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అకట్టుకున్నాయి. అనంతరం పాఠశాల చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ మన చుట్టు ఉన్న పచ్చని చెట్లు ఆక్సిజన్‌ను అందిస్తున్నాయని విద్యార్థులు తమ ప్రతి పుట్టిన రోజున ఒక మొక్కను నాటాలని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం పాఠఫశాల అవరణలో మొక్కలను నాటారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు సర్వనేని సతీష్, నాగెండ్ల విజయభాస్కర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ అనుముల శ్రీనివాస్, ఉపాధ్యాయులు, తల్లి తండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకలకు హాజరైన టిపిసిసి మెంబర్ బిల్యానాయక్

చింతపల్లి,9ఫిబ్రవరి, ప్రభాతవార్త:

చింతపల్లి మండల పరిధిలోని రాయినిగూడెంకు చెందిన ఎలిశెట్టి భారతమ్మ,రామయ్యల కూతురు వివాహ వేడుకలకు గురువారం టిపిసిసి మెంబర్ కేతావత్ బిల్యానాయక్ హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో రాయినిగూడెం సర్పంచ్ విజయ్ ,గిరి, యువజన కాంగ్రెస్ నాయకులు కిరణ్‌నాయక్, గడిగ లింగంగౌడ్, జైపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

పిఆర్‌టియు 52వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

మునగాల, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ తెలంగాణ స్టేట్ 52వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గురువారం రిటైర్డ్ గెజిటెడ్ హెడ్‌మాస్టర్ ఓరుగంటి రవి దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు సంఘ నాయకులు మాట్లాడుతూ ఓరుగంటి రవి మునగాల పరగణా ప్రాంతంలో దాదాపు 35 సంవత్సరాల ఉద్యోగ జీవితంలో సంఘ అభివృద్ధి కోసం విశేష కృషి చేశారన్నారు. పిఆర్‌టియు మండల అధ్యక్షుడిగా, జిల్లా కార్యదర్శిగా, జిల్లా అసోసియేట్ అధ్యక్షులుగా, రాష్ట్ర కార్యదర్శిగా, ఉమ్మడి నల్లగొండ జిల్లా రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు-1గా, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా వివిధ హోదాల్లో స ంఘ అభివృద్ధికి కృషి చేశారన్నారు. తన ఉద్యోగ విరమణ కూడా సంఘం బ్యానర్ మీదనే చేసుకుని నిబద్ధత, విశ్వసనీయత, దార్శనికతలకు మారు పేరు, సంఘం పట్ల క్రమశిక్షణ కలిగిన ఆయనను సత్కరించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కాసాని నాగేశ్వరరావు, మేకల మధుబాబు, జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి పప్పుల వీరబాబు, మండల అసోసియేట్ అధ్యక్షుడు పందిరి రవీందర్‌రెడ్డి, మండల కార్యవర్గ సభ్యులు నాగేందర్‌రెడ్డి, అంబేద్కర్, శ్రీకాంత్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్రీడా ప్రాంగణాల ఎంపికలో అధికారుల జాప్యం తగదు: జిల్లా పరిషత్ సీఈఓ జి. సురేష్

పెన్‌పహాడ్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:

మండలంలో క్రీడా ప్రాంగణాల స్థలాల ఎంపికలో అధికారుల జాప్యం జరుగుతుందని జిల్లా పరిషత్ సీఈఓ సురేష్ అన్నారు. మండల పరిషత్ అధికారులతో గురువారం సమీక్ష నిర్వహించిన ఆయన ఈ సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాల్లో క్రీడ ప్రాంగణాలకు స్థలాలను గుర్తించి తక్షణమే పనులు చేపట్టాలని, వారం రోజుల్లో క్రీడా ప్రాంగణం పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం మండలంలోని గాజులమల్కాపురం గ్రామంలో సిద్ధమవుతున్న క్రీడా ప్రాంగణ స్థలమును, మెగాపల్లె ప్రకృతి వనమును సందర్శించి వేసవి సమీపిస్తున్నందున ప్రతి మొక్కను కాపాడేందుకు తగిన చర్యలు చేపట్టాలన్నారు. మండలంలో ప్రతి గ్రామంలో 50 మందికి తగ్గకుండా కూలీలలో ఉపాధి హామీ పనులు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డీపీఓ యాదయ్య, ఇంచార్జి ఎంపీడీఓ శ్రీనివాస్, డిటీ పద్మ, ఆర్ఐలు సుందరి మట్టయ్య, దైద స్వప్న, ఏపీఓ రవి, ఈసీ ఏకస్వామి, టీఏలు అనూష, బుచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

చక్రతీర్థం, పుర్ణాహుతి కార్యక్రమాలు

అర్వపల్లి, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:

అర్వపల్లి శ్రీ యోగానంద లక్ష్మీనరసింహాస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామివారికి చక్రతీర్థం, పూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వంశపారంపర్య అర్చకులు రాంబాబు అయ్యంగార్, యోగానంద దీక్షితులు, పవన్‌కుమార్, స్థానాచార్యులు, భరతాచార్యులు, వెంకట నరసింహాచార్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ఏకపక్షంగా వ్యవహరిస్తున్న మండల కాంగ్రెస్ అధ్యక్షుడు

అనంతగిరి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముస్కు శ్రీనివాస్‌రెడ్డి ఏకపక్షంగా వ్యవహరిస్తున్నాడని ఉపసర్పంచ్ గరిడేపల్లి సైదులు ఆరోపించారు. గురువారం ఆయన స్థానికంగా విలేకరులతో మాట్లాడుతూ తాను పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్ప డుతున్నానని తెలిపారని అవి ఏమిటో కూడా తెలియజేస్తే బాగుండేదన్నారు. మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిని స స్పెండ్ చేయాలంటే ముందుగా షోకాజ్ నోటీస్ ఇవ్వాలన్నారు. నిబంధనలకు విరుద ్ధంగా వ్యవహరిస్తూ ఏకపక్ష నిర్ణయంతో తనను పార్టీ నుండి స స్పెండ్ చేయడాన్ని పూర్తిగా ఖండిస్తున్నానని పేర్కొన్నారు. గత 20 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి ఎంత విధేయతగా ఉన్నానో, పార్టీ కోసం తన కుటుంబాన్ని సైతం వదిలిపెట్టి నిస్వార్థంగా పదవులు ఆశించకుండా పార్టీ గెలుపు కోసం ఎంతగా కృషి చేశానో నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకులందరికీ తెలిసిందేనన్నారు. పార్టీలో తన ఎదుగుదలను చూసి ఓర్వలేకనే ఇలాంటి నిర్ణయాలు తీసుకుంటున్నారన్నారు. ఇలాంటి ఏకపక్ష నిర్ణయాలు, అగ్రకుల రాజకీయ అధిపత్యంతో నిఖార్సైన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలను కోల్పోతే కాంగ్రెస్ పార్టీకి తీరని నష్టం తప్పదన్నారు. తన కృషి, శ్రమతోనే తనకు పదవులు లభించాయన్నారు. మండల ఉపసర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడిగా ఉన్న తనకు ఎవరూ మద్దతు ఇవ్వవద్దని ప్రకటించడ ం వారి విజ్ఞతకే వదిలేస్తున్నానన్నారు. మండలంలోని ఉపసర్పంచ్‌లందరూ తన వెంటే ఉన్నారన్నారు.

అధికారంలోకి వచ్చిన వెంటనే ఉచిత విద్య, వైద్యం

బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు

పెన్‌పహాడ్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త: రానున్న ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్ర ప్రజలకు ఉచిత వైద్యం, విద్య, పక్కాగృహాల నిర్మాణం చేపడతామని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం మండల పార్టీ అధ్యక్షులు పోకల రాములు ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని సత్య పంక్షన్‌హాల్‌లో నిర్వహించిన మండల కార్యవర్గ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ నెల 10 నుండి 25 వరకు అవసరమైతే మార్చి 3 తేదీ వరకు గ్రామాల్లో ప్రజా గోస బీజేపీ బరోసా పేరున ప్రతి గ్రామంలో, అవాస గ్రామాల్లో కార్నర్ సమావేశాలు నిర్వహించి ప్రజలు ఎదుర్కొంటున్న మేజర్ సమస్యలను గుర్తించడం కోసం మండలంలో 11 మందితో కోఆర్డినేటర్ కమిటీని నియమించినట్లు తెలిపారు. అనంతరం లక్ష రూపాయల రుణమాఫీ, ధరణి రద్దుకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామాల్లో గుర్తించిన సమస్యలపై కరపత్రాలను విడుదల చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు పోకల రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి సలిగంటి వీరేంద్ర, జిల్లా ఉపాధ్యక్షులు పోకల వెంకటేశ్వర్లు, కట్కూరి కార్తిక్ రెడ్డి, చెన్నూ రమణారెడ్డి, శ్రీనివాస్, రాపర్తి వెంకన్న, ప్రభాకర్, సతీష్, విజయ్‌కుమార్, శ్రీనివాస్‌రెడ్డి, సైదిరెడ్డి, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు

అనురాగ్‌లో రాష్ట్ర స్థాయి పాలిటెక్నిక్ క్రీడా సంబరాల నిర్వహణ

అనంతగిరి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

స్థానిక అనురాగ్ ఇంజనీరింగ్ కళాశాలలో రెండు రోజుల పాలిటెక్నిక్ రాష్ట్ర స్థాయి క్రీడల్లో భాగంగా గురువారం క్రీడా పోటీలను సాంకేతిక విద్యాశాఖ ఆర్‌జెడి ఎ. పుల్లయ్య ప్రారంభించారు. సాంకేతిక విద్యాశాఖ సంచాలకులు అరుంధతి క్రీడా జ్యోతిని వెలిగించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆర్‌జెడి పుల్లయ్య మాట్లాడుతూ క్రీడలు ఆరోగ్యానికి, మానసిక ఉల్లాసానికి చాలా అవసరమన ్నారు. ప్రతి విద్యార్థి చదువు, ఆటలు, మంచి ఆహారం భుజించడం, మంచినిద్ర అవసరమన్నారు. వీటి ద్వారా తమకు, తమ తల్లిదండ్రులకు, రాష్ట్ర, దేశ, ప్రపంచ స్థాయిలో మంచి గౌరవాన్ని పొందుతారన్నారు. అరుంధతి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు గెలుపు, ఓటములను ఆలోచించకుండా పోటీలలో పాల్గొని తమ సత్తాను చాటాలనా ్నరు. నేటి తరాలు భావితరాలకు స్ఫూర్తి అయినందున ప్రతి ఒక్కరు ఈ స్ఫూర్తిని తమ సోదర సోదరీమణులకు అందించాలన్నారు. ఒలంపిక్ స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షిస్తున్నానన్నారు. ఈ క్రీడల్లో ఉమ్మడి హైద్రాబాద్, రంగారెడ్డి, నల్లగొండ, మహబూబ్‌నగర్, కరీంనగర్, మెదక్, ఖమ్మం, వరంగల్, నిజామాబాద్ జిల్లాలకు చెందిన 1200 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎంవి శివప్రసాద్, క్రీడల కోఆర్డినేటర్స్ రవీందర్, అయిలయ్య, రాజ్‌కుమార్, కళాశాల పిడి ధర్మభిక్షం, కనకయ్య, నాగరాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

మన ఊరు - మన బడి పనుల పరిశీలన

నడిగూడెం, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

మండలంలోని సిరిపురం గ్రామ ప్రాథమిక పాఠశాలలో చేపట్టిన మన ఊరు - మన బడి పనులను గురువారం ఎంపీడీవో యర్రయ్య, ఎంఈవో సలీం షరీఫ్, సర్పంచ్ మొక్కా లక్ష్మీవీణ భిక్షపతి పరిశీలించారు. పనులు వేగవంతం చేయాలని సూచించారు. నాణ్యతా ప్రమాణాలను పాటించాలన్నారు. మండలంలోని 12 పాఠశాలల్లో మన ఊరు - మన బడి పనులు కొనసాగుతుండడంతో పాఠశాలలకు మహర్దశ కలగనుంది. ఈ కార్యక్రమంలో ఎంపీవో లింగారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కళ్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీ

అర్వపల్లి, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:

నిరుపేదల కుటుంబాలకు కళ్యాణ లక్ష్మీ వరం లాంటిదని ఎంపీపీ మన్నే రేణుక లక్ష్మీ నర్సయ్య యాదవ్, జడ్పిటీసీ దావుల వీరప్రసాద్ యాదవ్‌లు అన్నారు. మండల పరిధిలోని రామన్నగూడెం వీకే ఫంక్షన్ హాల్‌లో గురువారం కళ్యాణలక్ష్మీ లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డి, తహశీల్దార్ యాదగిరిరెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే భాస్కర్‌రావుపై అనుచితవ్యాఖ్యలు మానుకోవాలి

వీఎంపి 1:

వేములపల్లి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:

మిర్యాలగూడ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి కృతనిశ్చయంతో పనిచేస్తున్న ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావుపై కొందరు నాయకులు తమ స్థాయిని మరచి అనుచిత వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని బిఆర్ఎస్ పార్టీ వేములపల్లి మండల ప్రధానకార్యదర్శి దైద జాన్సన్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ గతంలో ఎమ్మెల్యేలుగా పనిచేసిన నాయకులు నియోజకవర్గ అభివృద్ధిని విస్మరించగా ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి నేటి వరకు నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల సంక్షేమం రెండు కళ్లుగా ముఖ్యమంత్రి కెసిఆర్‌ను మెప్పించి ఒప్పించి దామరచర్ల మండలంలో థర్మల్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రం స్థాపించి వేలాదిమందికి ఉపాధి అవకాశాలు కల్పించిన ఘనత ఎమ్మెల్యే భాస్కర్ రావుదే అన్నారు. నర్సాపురం గ్రామంలో కాంగ్రెస్ ఆగడాలను అడ్డుకట్ట వేసేందుకు

ఎమ్మెల్యే మాట్లాడిన మాటాలను వక్రీకరించి ఆయన రాజకీయ అనుభవం అంత వయస్సు లేనటువంటి రాజకీయ నాయకులు బాస్కర్‌రావుపై తప్పుడు ప్రచారం చేస్తే ఉరుకోబోమని హెచ్చరించారు. నియోజకవర్గ పరిధిలోని గ్రామాలకు తాగు సాగునీటి సమస్యల పరిష్కారానికి కోట్లాది రూపాయలతో ఎత్తిపోతల పథకాలను గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన కోసం వందల కోట్ల రూపాయల అభివృద్ధి నిధులు మంజూరు చేయించి అభివృద్ధిలో మిర్యాలగూడను ముందుంచాలనే అంకుఠిత దీక్షతో పనిచేస్తున్న ఎమ్మెల్యేకు రాజకీయాలకు అతీతంగా ప్రజల నుంచి వస్తున్న మద్దతును ఓర్వలేక ప్రతిపక్ష పార్టీలు పడరానిపాట్లు పడి ప్రజల దృష్టిని మరలే ్చ ప్రయత్నం చేస్తున్నారన్నారు. మిర్యాలగూడ నియోజక వర్గంలో ప్రజల మద్దతుతో భాస్కర్‌రావు ముచ్చటగా మూడోసారి హా ్యట్రిక్ విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఆయన వెంట బిఆర్ఎస్ నాయకులు పుట్టల పాల్, నకిరేకంటి కిషోర్, జడ మట్టయ్యయాదవ్, మాతంగి సుధీర్, అజయ్, విజయ్, షేక్ అక్బర్, రవిరాల రాజు, పాల్వాయి శ్రీను, వల్లపుదాసు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే రవీంద్రకుమార్ చిత్రపటానికి పాలాభిషేకం

చింతపల్లి,9ఫిబ్రవరి, ప్రభాతవార్త:

చింతపల్లి మండల పరిధిలోని గోడకొండ్ల గ్రామపంచాయితీ పరిధిలోని డ్రైనేజి సమస్యల పరిష్కారానికి టెండర్ ప్రక్రియ పూర్తిచేసినందుకుగాను ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ చిత్రపటానికి బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు గురువారం పాలాభిషేకం చేశారు.మండలపరిధిలోని వెంకటేశ్వర మాల్‌లో నాగార్జున సాగర్ హైద్రాబాద్ రహదారి పక్కన సరైన డ్రైనేజి లేక పోవడంతో స్థానికులు, ప్రజలు అనేక సంవత్సరాలుగా ఇబ్బంది పడుతున్నారు.ఈ విషయమై స్థానిక శాసన సభ్యులు రవీంద్రకుమార్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే డ్రైనేజి సమస్య పరిష్కారానికి 5కోట్ల రూపాయలు మంజూరు చేయించారు.అదేవిదంగా టెండర్ ప్రక్రియ పూర్తి చేయడంతో సంతోషం వ్యక్తం చేస్తూ బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు వ్యాపారస్తులు ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.

ఉద్యోగుల జీతాలు వెంటనే చెల్లించాలి

-ఉపాధ్యాయ సంఘం జిల్లా నాయకులు

గుడిపాటి కోటయ్య

వేములపల్లి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:

9వ తేదీ వచ్చిన నేటి వరకు జీతాలు రాక నెలనెల చెల్లించాల్సిన పాలబిల్లు, ఇంటి అద్దె, బ్యాంకురుణాలు, కుటుంబ ఖర్చులు, పిల్లల ఫీజులు కట్టలేక ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వ ఉద్యోగులకు వెంటనే జీతాలు విడుదల చేయాలని ఉపాధ్యాయ సంఘం జిల్లా నాయకులు గుడిపాటి కోటయ్య అన్నారు. గురువారం మండలంలోని రావులపెంట గ్రామంలో ఆయన మాట్లాడుతూ బయటి సమాజంలో ఉద్యోగులు మీకేంటి అనే ప్రశ్నలు ఎదురవుతున్న వీటన్నింటిని భరిస్తూ ప్రజాసేవలో ప్రభుత్వ పథకాలను అమలు చేయడంలో ఉద్యోగులు, భావి భారత పౌరుల జీవితాలను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు తలమునకలై ఉన్నా కూడా తెలియకుండానే జీతం రాలేదనే భాద కుంగదీస్తుందన్నారు. తెలంగాణ ఆవిర్భావ సందర్భంలో దేశంలోనే అత్యంత ధనవంతమైనటు వంటి రాష్ట్రంగా ఉన్న తెలంగాణ నేడు అప్పులమయమై ఉద్యోగుల జీతాలు, ఆసరా పెన్షన్లు,

కళ్యాణలక్ష్మి, రైతుబంధు,రైతుబీమా తదితర పథకాలకు డబ్బులు లేక బంగారు తెలంగాణ కాస్త బాధల తెలంగాణగా మారిందని ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరచి ఆత్మపరిశీలన చేసుకుని ప్రజలకు న్యాయం చేయాలని, ఉద్యోగుల, ఉపాధ్యాయులు జీతాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార ్యక్రమంలో ఉపాధ్యాయులు మాలి జగన్మోహన్,, ఏలేటి వినోద్‌కుమార్, కుంచరాపు శ్రీధర్‌కుమార్, లగిశెట్టి చైతన్య, లత, నల్లమేకల వెంకయ్య, చాడా విజయనిర్మల, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

గ్రామస్థాయినుండి పార్టీని బలోపేతం చేయాలి

....నాగభూషణం

చింతపల్లి,9ఫిబ్రవరి, ప్రభాతవార్త:

గ్రామస్థాయినుండి పార్టీని బలోపేతానికి కృషి చేయాలని చింతపల్లి మండల అధ్యక్షుడు అంగీరేకుల నాగభూషణం అన్నారు. దేవరకొండ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్,మాజి శాసన సభ్యులు బాలు నాయక్ ఆదేశాలమేరకు ధైర్యపూరి తండాలో గురువారం మండల అధ్యక్షుని ఆధ్వర్యంలో గ్రామశాఖలు నిర్వహించారు. గ్రామ శాఖ అధ్యక్షుడిగా ఎరుకల జంగయ్య, ఉపాధ్యక్షుడిగా వాకుడోతు జంపా, ప్రధాన కార్యదర్శిగా జంగీర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడుగా వంకుడోతు దాసు, ఎస్టీసెల్ రమేష్, బిసి సెల్ శ్రీకాంత్, ఎస్సీ సెల్ ప్రభాకర్, మైనార్టీసెల్ షరీఫ్‌లను మాజి ఎంపిపి రవినాయక్, స్థానిక సర్పంచ్ బాల్ సింగ్ సమక్షంలో ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సక్య,కొండల్,బాబు,సిద్దు, ప్రకాష్,తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఉమామహేశ్వర ప్రసన్న ఆంజనేయ స్వామి విగ్రహా ప్రతిష్టా మహోత్సవాలు

బీబీనగర్, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండంలోని గూడూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ ఉమామహేశ్వర ప్రసన్న ఆంజనేయ స్వామి, నవగ్రహ, శివ ధ్వజ ప్రతిష్ట మహోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ నెల 6వ తేదీన ప్రారంభమైన ఉత్సవాలు ఈ నెల 12వ తేదీ వరకు కొనసాగనున్నట్లు స్థానిక సర్పంచు గడ్డం బాల్‌రెడ్డి తెలిపారు. ప్రతిష్టా మహోత్సవాల్లో భాగంగా గురువారం స్థాపితదేవతా పూజలు, నిత్య హోమం దుర్గా సప్తశతి హావనము, సుగంధ ద్రవ్యాధివాసం హారతి మంత్రపుష్పం కార్యక్రమాలను నిర్వహించారు. సాయంత్రం ప్రధాన దేవతా మూల మంత్ర హావనములు 81 కలశ మహాన్నావనము శయ్యాది పుష్పాది ఫలాది వానములు నిర్వహించారు. శుక్రవారం సద్గురు ఆది శంకరాచార్య హంపి విరుపాక్ష విద్యా రణ్య పీఠాధిశ్వరులు శ్రీ విద్యారణ్య భారతి మహాస్వామి చే యంత్ర ప్రతిష్టా ప్రాణ ప్రతిష్టా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. కాగా ఆలయంలో జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి గురువారం ప్రతిష్టా మహోత్సవాల సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ నెల 11, 12 తేదీల్లో గ్రామ దేవత కట్ట మైసమ్మ పంగు

నిర్వహించనున్నట్లు సర్పంచు బాల్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమాల్లో సర్పంచు గడ్డం బాల్‌రెడి , గూడూరు నరోత్తంరెడ్డి తదితరులున్నారు.

మాణిక్‌రావు థాక్రేను కలిసిన కాంగ్రెస్ అధికార ప్రతినిధి నరేష్‌రెడ్డి

తిప్పర్తి,9ఫిబ్రవరి, ప్రభాతవార్త:

తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఏఐసిసి ఇన్చార్జ్ మాణిక్‌రవు థాక్రేను ఢిల్లీలోని పార్టీ కార్యాలయంలో నల్లగొండ జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి పాశం నరేష్‌రెడ్డి గురువారం కలిశారు.తెలంగాణలో కాంగ్రెస్ పార్టీలోని పరిస్థితులను చక్కదిద్దుతున్నందుకు థాక్రేకు కృతజ్ఞతలు తెలిపి సత్కరించారు. వివిద వర్గాల ప్రజలను ఆకర్షించడానికి అవసమైన కార్యక్రమాలను రూపొందించాలని పార్టీ పెద్దలతో సమాలోచన చేయాలని ఈ సందర్భంగా నరేష్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు.రాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇన్చార్జ్ మార్పు తరువాత, కొత్త ఇన్చార్జ్ తీసకుంటున్న చర్యలతో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో తిరిగి అధికారంలోకి రానున్నదనే ఆశలు కార్యకర్తల్లో చిగురిస్తున్నాయని తెలిపారు. పార్టీకోసం కష్టపడేవారికి కార్యవర్గాలలో స్థానం కల్పించాలని ,పైరవీకారులకు చోటివ్వరాదని పాశం నరేష్‌రెడ్డి థాక్రే దృష్టికి తీసుకొచ్చారు.

చౌటుప్పల్ మున్సిపాలిటీని ఆదర్శంగా నిలుపుదాం : మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు

చౌటుప్పల్, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

చౌటుప్పల్ మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీలుగా తీర్చిదిద్దుదామని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. స్థానిక 16వార్డులో గురువారం అండర్‌గ్రౌండ్ డ్రైనేజి కాలువల నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా మున్సిపాలిటీని ప్రజలతో కలిసి ప్రతి వార్డుల్లో మౌళిక సదుపాయాలను కల్పించుకునేలా ముందుకు సాగనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఇ విశ్వేశ్వర్‌రావు, కౌన్సిలర్లు బండమీది మల్లేశం, షాదీఖానా చైర్మన్ ఎండి.ఖలీల్, నాయకులు బత్తుల స్వామిగౌడ్, ఊడుగు శ్రీనివాస్‌గౌడ్, కానుగు వెంకటయ్య, చిలువేరు శ్రీశైలం, వీరమల్ల యాదయ్యగౌడ్ కాలనీ వాసులు తదితరులున్నారు. అదే విధంగా స్వచ్ఛా సర్వేక్షన్‌పై గురువారం మున్సిపల్ కార్యాలయంలోస్వయం సంఘాల గ్రూపు రీసోర్స్ పర్సన ్స, శానిటేషన్ సిబ్బంది, జవాన్లుతో, డ్రైవర్లతో, డోర్ టూ డోర్ తడి, పొడి చెత్త సేకరణ ఆటో డ్రైవర్లతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలంగౌడ్, స్వచ్ఛా సర్వేక్షన్ కో-ఆర్డినేటర్ సత్యనారాయణ, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ రేణుకుమార్ తదితరులున్నారు.

ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం 'దివీస్' తోడ్పాటు అభినందనీయం

చౌటుప్పల్, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

చౌటుప్పల్ మండల వ్యాప్తంగా గ్రామాల అభివృద్ధితో పాటు ప్రభుత్వ విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేయడం కోసం దివీస్ యాజమాన్యం అందిస్తున్న తోడ్పాటు అభినందనీయమని పంతంగి సర్పంచు బాతరాజు సత్యం అన్నారు. పంతంగిలోని ప్రభుత్వ జెడ్పీ, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో గురువారం దివీస్ ల్యాబోరేటరీస్ యాజమాన్యం సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా డా॥ శశిధర్ ఆధ్వర్యంలో వైద్యులు విద్యార్థులకు వైద్య పరీక్షలను నిర్వహించి వారికి సమకూర్చిన మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు టి.బాలరాజు, సంజీవ, దివీస్ ప్రతినిధులు జి. వెంకటేశ్వర్లు, వి.వంశీకృష్ణ, వైద్య సిబ్బంది తదితరులున్నారు. అదే విధంగా కాట్రేవు గ్రామంలో దివీస్ యాజమాన్యం సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత పశువైద్య శిబిరాన్ని సర్పంచు రామకృష్ణ, ఉప సర్పంచు యాదయ్యలు ప్రారంభించగా, పశువైద్య అధికారి డా॥ శ్రావణ్‌కుమార్ ఆధ్వర్యంలో వైద్యులు పశువులకు, మేకలు, గొర్రెలకు వైద్య పరీక్షలను నిర్వహించి ఉచితంగా సమకూర్చిన మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో దివీస్ సిఎస్ ఆర్ ఇంచార్జీ వల్లూరి వెంకటరాజు, ఎస్.సాయికృష్ణ, గ్రామస్తులు, దివీస్ సిఎస్ఆర్ ఇంచార్జీ వల్లూరి వెంకటరాజు, ఎస్.సాయికృష్ణ, గ్రామస్తులు, పశువైద్య సిబ్బంది తదితరులున్నారు.

జాతీయ రహదారి దిగ్బంధనాన్ని జయప్రదం చేయండి

చౌటుప్పల్, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

మాదిగల ఎబిసిడి వర్గీకరణకు పార్లమెంట్‌లో చట్టబద్ధత కల్పించంలో కేంద్రంలోని బిజెపి సర్కార్ చేస్తున్న జాప్యంను నిరసిస్తూ ఈ నెల 13న చేపట్టిన జాతీయ రహదారి దిగ్బంధనాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ బోయ లింగస్వామి, కో-కన్వీనర్ ఊదరి నరేష్‌ల ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు జి.శివ, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సందె కార్తీక్, జిల్లా కన్వీనర్ నల్లా చంద్రస్వామి, బహబూబ్‌నగర్ జిల్లా ఇంచార్జీ రాజులు మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా మాదిగలు తరలి వచ్చి దిగ్బందన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల నాయకులు బోదుల యాదయ్య, బోదుల గణేష్, ఊదరి వెంటకేశం, బోదుల మహేష్, ఊదరి రవి, చిన్న నరేష్ తదితరులున్నారు.

మండలప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా కొండల్

చింతపల్లి,9ఫిబ్రవరి, ప్రభాతవార్త:

చింతపల్లి మండల ప్రెస్ క్లబ్ ఎన్నిక గురువారం నిర్వహించారు.ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా కొల్కులపల్లి కొండల్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా ఆరెకంటి రాధా కృష్ణ ఉపాధ్యక్షులుగా మోక్తాల శేఖర్, కోశగోని పరమేష్, కోశాధికారిగా పోలె అశోక్, సహాయ కార్యదర్శులుగాజెల్ల నరసింహా, కేశగోని వెంకటేష్, ప్రచార కార్యదర్శిగా పుప్పాల వెంకటేశ్వర్లు గౌరవ అధ్యక్షులుగా వెంకటేశ్వర్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. త్వరలోప్రమాణస్వీకార కార్య క్రమం నిర్వహించనున్నట్లు ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు కొండల్ తెలిపారు.

బడ్జెట్‌లో యువతను మోసం చేసిన ప్రభుత్వాలు

చౌటుప్పల్, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని బిఆర్ఎస్ ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో యువత సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించాయని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేశం అన్నారు. గురువారం స్థానిక కందాల రంగారెడ్డి స్మారక భవన్‌లో జరిగిన డివైఎఫ్ఐ ముఖ్య నాయకుల సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏటా 2 కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామన్న హామీలు ఏమయ్యాయన్నారు. యువతకు ఉపాధి కల్పించే పరిశ్రమలను ఏర్పాటు చేసి వారి సంక్షేమానికి పాటుపడాలన్నారు. డివైఎఫ్ఐ మండల కార్యదర్శి పల్లె మధుకృష్ణ మాట్లాడుతూ యువత సంక్షేమానికై రానున్న రోజుల్లో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉద్యమాలను నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశంలో డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు సామిడి నాగరాజురెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు రత్నం శ్రీకాంత్, నరేష్, పల్లె అనిల్‌కుమార్, రొండ్ల మధు, బోయ పృథ్వి, గంగాధర్, నాగరాజు తదితరులున్నారు.

రైతులకు ఏక కాలంలో రుణమాఫీ చేయాలి

చౌటుప్పల్, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

రాష్ట్రంలో ఉన్న రైతులకు రూ.లక్ష రుణమాఫీని ఏక కాలంలో చేయాలని సిపిఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్‌రెడ్డి డిమాండ్ చేశారు. సిఎం కేసిఆర్ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఏక కాలంలో రూ.లక్ష రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఆధ్వర్యంలో గురువారం తహశీల్దార్ పల్‌రెడ్డి శ్యామ్‌సుందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రుణమాఫీ అమలు చేయకపోవడంతో రైతాంగం తీవ్ర ఆవేధనకు గురౌతుందన్నారు. అదే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా విరివిగా సిపిఐ పత్తి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి పత్తి పంటలకు రూ.15 వేల గిట్టుబాటు ధర కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మున్సిపల్ నాయకులు ఉడుత రామలింగం, ఎస్ఎ.రహమాన్, రొండి నర్సింహా, టంగుటూరి రాములు, దాసరి అంజయ్య, నీళ్ల భిక్షపతి, దాసరి యాదయ్య, గుండెబోయిన భాస్కర్ తదితరులున్నారు.

మామిడి భద్రమ్మ మృతిని నివాళులు

అర్వపల్లి, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:

అర్వపల్లి గ్రామానికి చెందిన మామిడి భద్రయ్య గురువారం అనారోగ్యంతో మృతి చెందింది. జడ్పిటీసీ దావుల వీరప్రసాద్ యాదవ్ మామిడి భద్రమ్మ భౌతికయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బైరబోయిన సునితరామలింగయ్య, ఉపసర్పంచ్ పులిచెర్ల ప్రభాకర్, బీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖఅధ్యక్షులు కడారి నరేష్, బీఆర్ఎస్ నాయకులు బొద్రబోయిన శ్రీనివాస్, కోమారి నాగరాజు, అంకిరెడ్డి శ్రీనివాస్, మామిడి సైదులు, అంకిరెడ్డి వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణం కోసం రూ.లక్ష విరాళం అందజేత

బీబీనగర్, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

బీబీనగర్ మండలం పడమటి సోమారం గ్రామంలో గల శ్రీశ్రీశ్రీ లింగబసవేశ్వర స్వామి దేవాలయ పున నిర్మాణానికి బొడుప్పల్ కు చెందిన బొమ్మక్ శ్రావణ్‌కుమార్ తనవంతు సహాయంగా సమకూర్చిన రూ.1,00,116లను దేవాలయ కమిటీ చైర్మన్ వాకిటి బస్వారెడ్డి, సర్పంచు గణేష్ యాదవ్‌లకు గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్త గోరుగంటి ముత్యాలు, కో-ఆప్షన్ సభ్యులు వాకిటి జయందర్‌రెడ్డి, వార్డు సభ్యులు ఆకుల పద్మ బస్వయ్య తదితరులున్నారు.

అద్దంకి దయాకర్, వడ్డేపల్లి రవిలకు టికెట్లు ఇవ్వొద్దు

తిరుమలగిరి ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

తుంగతుర్తి నియోజకవర్గ అసెంబ్లీ స్థానానికి అద్దంకి దయాకర్, వడ్డేపల్లి రవిలకు కాంగ్రెస్ పార్టీ నుండి ఎమ్మెల్యే టికెట్లు ఇవ్వవద్దని గుండెపురి ఎంపిటిసి జమీలాల్ అన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలను అద్దంకి దయాకర్ ఎన్నికల తర్వాత నడిసము ద్రంలో వదిలేశారని నాటినుండి నేటి వరకు కార్యకర్తలు, ఓటర్లు అనాథలుగా మారారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి కాంగ్రెస్ ద్రోహులకు మరల కాంగ్రెస్ పార్టీనుండి అధిష్టానం టికెట్లు ఇవ్వవద్దని వారు కోరారు. గతంలో వడ్డేపల్లి రవి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి కాంగ్రెస్ పార్టీ ఓటమికి గురయ్యారని తెలిపారు. ఇలాంటి వారికి టికెట్లు ఇవ్వకుండా కాంగ్రెస్ పార్టీ కోసం పని చేసే నాయకులకు టికెట్లు ఇస్తే తుంగతుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్‌పార్టీ గెలవడం ఖాయమని వారు జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ధరావత్ రామోజి, గుగులోతు రాజునాయక్, బాణోతు సోమలి, గుగులోతు ప్రేమ్‌ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు క్లాత్ బ్యాగులు అందజేత

తిరుమలగిరి ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

తిరుమలగిరి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు క్లాత్ బ్యాగులను గురువారం అందజేశారు. ఈ సందర్భంగా లయన్ స్‌క్లబ్ అధ్యక్షుడు జలగం రామచంద్రంగౌడ్ మాట్లాడుతూ క్లాత్ బ్యాగుల వలన చాలా లాభాలు ఉన్నాయని, ప్లాస్టిక్ బ్యాగుల వలన ఎన్నో నష్టాలు ఉన్నాయన్నారు. వాటి నష్టాల, లాభాల గురించి వారు వివరించారు. ప్రతి ఒక్కరు ప్లాస్టిక్ బ్యాగులను కాకుండా క్లాత్ బ్యాగులను వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి అయిత శ్రీనివాస్, కోశాధికారి సురేష్‌కుమార్, కృష్ణకుమార్, వెంకటేశ్వర్లు, కృష్ణమాచారి, పదాన్మరెడ్డి, లక్ష్మణ్, ఉపాధ్యాయులు తదితరులు

గ్రామాల చరిత్రను తెలియజేయడమే సాహిత్య అకాడమీ లక్ష్యం

తెలంగాణ సాహిత్య అకాడమీ

చైర్మన్ జూలూరు గౌరీశంకర్

నడిగూడెం, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలోని గ్రామాల చరిత్రను ప్రప ంచానికి తెలియజేయడమే తెలంగాణ సాహిత్య అకాడమీ ప్రధాన లక్ష్యమని తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరు గౌరీశంకర్ అన్నారు. ఆయా గ్రామాలకు చెందిన చరిత్రను విద్యార్థులు, యువతతో సేకరించేందుకు సాహిత్య అకాడమీ, కాలేజ్ అండ్ కమీషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండలంలోని సిరిపురం, నడిగూడెం గ్రామాలను మన ఊరు - మన చరిత్రలో భాగంగా ఆయన గురువారం సందర్శించారు. గ్రామాల చరిత్రను అడిగి తెలుసుకున్నారు. నడిగూడెం, సిరిపురం గ్రామాలు సుదీర్ఘ చరిత్రను కలిగి ఉన్నా యన్నారు. గ్రామాలకు చరిత్ర ఉంటుందనే విషయాన్ని విద్యార్థులు, యువత గుర్తించి సమాచారాన్ని సేకరించి పుస్తక రూపంలో రాయాలని సూచించారు. గ్రామాల చరిత్ర గొప్పగా ఉంటే పాఠ్యాంశాలలో సైతం ప్రవేశపెట్టే అవకాశం ఉంటుందన్నారు. చరిత్రను పుస్తక రూపంలో తయారు చేసి బుక్‌ఫెయిర్‌లో ఏర్పాటు చేస్తే ఎంతో మందికి ఆయా గ్రామాల చరిత్రను తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు. ఆయా గ్రామాలకు పేరు ఎలా వచ్చింది, అక్కడ ప్రాముఖ్యతలు, దర్శనీయ స్థలాలు, చెప్పుకోదగ్గ విశేషాలు తదితర విషయాలను సేకరించి పుస్తక రూపంలో ప్రచురిస్తే భావితరాలకు ఉపయోగ పడుతుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు, యువకులతో ఆయన మాట్లాడారు. మన ఊరు - మన చరిత్రకు సంబంధించిన వివరాలను విద్యార్థులతో సేకరించడం ఒక బృహత్తరమైన కార్య క్రమమన్నారు. విద్యార్థులు ఇది ఒక వరంలా భావించాలన్నారు. ఎంతో గొప్ప చరిత్ర కలిగిన నడిగూడెం వివరాలను సేకరించడం గొప్ప అనుభూతి అన్నారు. స్థానిక కోటలో రీసెర్చి స్కాలర్స్ కొరకు నిర్వహిస్తున్న గ్రంధాలయాన్ని పరిశీలించారు. సిరిపురం ఉన్నత పాఠశాలను సందర్శించి చరిత్రను తెలుసుకున్నారు. పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రధానోపాధ్యాయుడు యలమర్తి శౌరి, ఉపాధ్యాయులను ఆయన అభినం దించారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్లు వేముల వెంకటేశ్వర్లు, నిర్మల, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు ఖలీల్ అహ్మద్, ఎంఈవో సలీం షరీఫ్, సర్పంచ్ మొక్కా లక్ష్మీవీణ భిక్షపతి, ఎంపిటిసి జ్యోతి, దున్నా శ్రీనివాస్, చలపతి, గుండు విజయరామారావు, వెంకటాచారి, లింగయ్య, నవీన్‌కుమార్, సతీష్, వినయ్, చారి తదితరులు పాల్గొన్నారు.

జాతీయ రహదారి దిగ్బంధనాన్ని విజయవంతం చేయాలి

నడిగూడెం, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ఈ నెల 13న నిర్వహించే హైద్రాబాద్ - విజయవాడ జాతీయ రహదారి దిగ్బంధనాన్ని విజయవంతం చేయాలని మండల ఇంచార్జి కొండపల్లి ఆంజనేయులు, ఎంఎస్పి మండల అధ్యక్షుడు మిట్టగణుపుల మోష అన్నారు. మండలంలోని రత్నవరం గ్రామంలో గురువారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ మేరకు ప్రచారం చేపట్టారు. ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించేందుకు పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టాలని చేపడుతున్న ఆందోళన కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు అభిమన్యు, నవీన్‌కుమార్, నాగరాజు, ఉపేందర్, ఈదయ్య, మధు, ఏసోబు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సబ్‌స్టేషన్ ముందు రైతుల ధర్నా

నడిగూడెం, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

వ్యవసాయానికి త్రీ ఫేజ్ విద్యుత్ సరఫరా చేయాలని గురువారం స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్ ముందు రైతులు ధర్నా నిర్వహించారు. విద్యుత్ ఎప్పుడు వస్తుందో, పోతుందో అర్థం కాని పరిస్థితి నెలకొందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ బావులు, బోర్ల కింద సాగు చేసిన వరి పైర్లు ఎండిపోతున్నాయని రైతులు పేర్కొన్నారు. చిరు పొట్టదశలో ఉన్న వరి పైర్లు ఎండిపోతుండడంతో పంట దిగుబడి తగ్గి నష్టపోయే ప్రమాదం ఉందని రైతులు పేర్కొన్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. విద్యుత్ సమస్యను తీర్చాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై ట్రాన్స్‌కో ఎఈ సైదా రైతులకు వివరణ ఇచ్చారు. ఇన్ కమింగ్ సరఫరా లేనందున త్రీ ఫేజ్ విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు తలెత్తుతున్నాయని తెలిపారు. రైతులకు సర్ధిచెప్పి ధర్నాను విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో రైతులు సైదులు, పెద్ద లింగరాజు, వీరబాబు, పోతురాజు, నరేష్, మహేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

లక్ష రూపాయల రుణమాఫీని ఒకే దఫాలో రద్దు చేయాలి

కోదాడ రూరల్, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లక్ష రూపాయల రుణమాఫీని ఒకే దఫాలో రద్దు చేసి రైతులను ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొడ్డా వెంకటయ్య డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలో 17వ వార్డు కౌన్సిలర్, సీపీఐ మండల కార్యదర్శి బత్తినేని హనుమంతరావు కార్యాలయంలో రైతు సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వెంకటయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రూ. 90 వేల రుణమాఫీకి బదులుగా ఒకే దఫాలో లక్ష రూపాయలను రద్దు చేసి రైతులను ఆదుకోవాలన్నారు. గత ఐదు సంవత్సరాలుగా రుణమాఫీ చేస్తామని చెప్పి బ్యాంకు అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని, వడ్డీ మాత్రం ప్రతి సంవత్సరం వడ్డీకి వడ్డీ కలుపుకుని రైతుల నడ్డి విరుస్తున్నారని తలెఇపారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించి దళారుల చేతిలో రైతులు నష్టపోకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. 60 సంవత్సరాలు నిండిన ప్రతి రైతుకు రూ. 5 వేల పెన్షన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని లేని పక్షంలో రైతులందరినీ ఏకం చేసి ఉద్యమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బొల్లు ప్రసాద్, బత్తినేని హనుమంతరావు, తమ్మర సీపీఐ గ్రామశాఖ కార్యదర్శి మాతంగి ప్రసాద్, రైతు సంఘం కమిటీ సభ్యులు నిడికొండ శ్రీను, తమ్మినేని రమేష్ తదితరులు పాల్గొన్నారు.

గంగమ్మ తల్లి జాతరను విజయవంతం చేయాలి

అనంతగిరి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

మహాశివరాత్రి పర్వదినానికి ముందు మండల పరిధిలోని అమీనాబాద్ గ్రామ పొలిమేరలో వెలసిన గంగమ్మ తల్లి జాతరను విజయవంతం చేయాలని సర్పంచ్ ముత్తినేని కోటేశ్వరరావు అన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ నెల 12న ఆదివారం గంగమ్మ జాతరకు అన్ని ఏర్పాట్లను గ్రామ పెద్దల సహకారంతో ఆలయ అభివృద్ధి పనులను పూర్తి చేసుకుని అంగరంగ వైభవంగా ఆలయాన్ని తీర్చిదిద్దినట్లు తెలిపారు. గంగమ్మ తల్లి జాతరకు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయ వంతం చేయాలన్నారు. జాతరకు వచ్చే భక్తులకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా జాతర ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయన్నారు.

సమయపాలన పాటించని ఉపాధ్యాయులు

మునగాల, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

మండలంలోని ఉపాధ్యాయులు సమయపాలన పాటించనప్పటికీ వారిపై ఎలాంటి చర్యలు లేకపోవడం విశేషం. మండలంలో రోజు రోజుకు ప్రభుత్వ పాఠశాలల పనితీరు, విద్యాభోదన విషయంలో విద్యార్థుల తల్లిదండ్రులకు కలుగుతున్న అపనమ్మకాన్ని కాస్త ఉపాధ్యాయులు నిజం చేయడంతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య రోజు రోజుకు గణనీయంగా తగ్గిపోతుంది. దీనిపై ఎస్ఎంసి సమావేశాలు మొక్కుబడిగా సాగడం, ఉపాధ్యాయులకు, కమిటీకి మధ్య ఉన్న సఖ్యత కాస్త బలపడడంతో సమావేశాల తీరు తూతూ మంత్రంగా సాగడంతో ఉపాధ్యాయులపై ఎలాంటి ఒత్తిడి లేక ఇష్టారాజ్యంగా మారిపోయింది. దీంతో చేసేదేమీ లేక విద్యార్థుల తల్లిదండ్రులే తీరు మార్చుకుని ప్రభుత్వ పాఠశాలల నుండి ప్రైవేట్ పాఠశాలల బాట పడుతున్నారు. దీనిపై పలు విద్యార్థి సంఘాలు పోరాడుతున్నప్పటికీ మండల విద్యాశాఖ అధికారులు సైతం ఉపాధ్యాయ సంఘాల ఒత్తిడితో ఉపాధ్యాయులపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో మండలంలో మెరుగుపడాల్సిన విద్యా వ్యవస్థ కుంటుపడుతుందని పలువురు ఆరోపిస్తున్నారు. ఇదిలా ఉంటే ఇటీవల కాలంలో ఆదర్శ పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు ఒకేరోజు మూకుమ్మడిగా సెలవులు పెట్టి టూర్‌కు వెళ్లడం ఇందుకు నిదర్శనం. మండలంలో ఆదర్శంగా ఉండాల్సిన ఆదర్శ పాఠశాలలోనే ఇలాంటి సంఘటనకు పాల్పడడంతో మిగిలిన ప్రభుత్వ పాఠశాలల పనితీరు ఎలా ఉందో అర్థమవుతుంది. ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారులు పాఠశాలల పనితీరు మెరుగుకు, మండలంలో విద్యాభివృద్ధికి తనిఖీలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

యూరియా, ఎరువులు తగిన మోతాదులో వాడాలి

నడిగూడెం, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

వరి పైర్లకు అగ్గి తెగులు సోకడంతో గురువారం వ్యవసాయశాఖ అధికారులు మండల కేంద్రమైన నడిగూడెంలో క్షేత్ర పర్యటన నిర్వహించి రైతులకు సూచనలిచ్చారు. జిల్లా వ్యవసాయశాఖ అధికారి బి. రామారావు నాయక్, కోదాడ వ్యవసాయ సహాయ సంచాలకులు తంగెళ్ల వాసు, మండల వ్యవసాయశాఖ అధికారి రాజగోపాల్‌రావు రైతులకు తెగుళ్ల నివారణకు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. వాతావరణ పరిస్థితులను గమనించి యూరియా, ఎరువులు తగిన మోతాదులో వాడాలన్నారు. అదును దాటిన తరువాత సాగు చేసిన వరి పొలాల్లో అగ్గి తెగులును గుర్తించి క్షేత్ర పర్యటన చేపట్టి నివారణకు సూచనలిచ్చారు. ఎక్కువసార్లు కొద్ది కొద్దిగా యూరియా, ఎరువులు వాడితే పైరుకు ఎక్కువ మొత్తంలో అందుతుందన్నారు. విచక్షణారహితంగా మందులను పిచికారీ చేయడంతో నష్టం జరుగుతుందన్నారు. రైతుల సందేహాలను నివృతి చేశారు. ఈ కార్యక్రమంలో ఎఈవోలు పిచ్చయ్య, రేష్మ, వినోద్ రైతులు పాల్గొన్నారు.

చేనేత సహకార వ్యవస్థ నిర్వీర్యం చేయొద్దు

మోత్కూరు, ప్రభాతవార్త :

చేనేత సహకార వ్యవస్థను సహకార సంఘాలు ఎన్నికలు నిర్వహించాలని చేనేత సహకార వ్యవస్థను నిర్వీర్యం చేయకుండా సహకార వ్యవస్థను పటిష్ట పరచాలని యాదాద్రి భువనగిరి జిల్లా చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మోత్కూరు మండలం పాలడుగు గ్రామంలో జరిగిన చేనేత కార్మిక సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. చేనేత కార్మికుల సంక్షేమం కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ పోరాటంతో సాధించుకున్న చేనేత సహకార వ్యవస్థను నేటి ప్రభుత్వాలు నిర్వీర్యం చేస్తున్నాయని, సంఘాల పదవి కాలం ముగిసి నాలుగు సంవత్సరాలు గడుస్తున్నా ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించడం లేదని, నామమాత్రపు పాలకవర్గాలు ఉండడంతో కార్మికులకు సరైన పనులు కనిపించడం లేదని అన్నారు. చేనేత సంఘాలకు ఇచ్చిన క్యాష్ క్రెడిట్ అప్పు, బ్యాంకు వడ్డీలతో అప్పులు పెరిగి సంఘాలకు భారంగా మారాయని,



ఎస్కో సంస్థ నామమాత్రంగా మిగిలిందని అన్నారు. ఈ కార్యక్రమంలో చింతకింది సోమరాజు, జెల్లా వెంకటయ్య, వడ్డేపల్లి లక్ష్మణ్, జెల్ల గణేష్, శాంతమ్మ, లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

సేవాలాల్ జయంతిని సెలువుదినంగా ప్రకటించాలి

తుర్కపల్లి, ప్రభాతవార్త :

తుర్కపల్లి మండలంలో లంబాడకుల పోరాట సమితి ఆధ్వర్యంలో బంజారాల ఆరాధ్య ధైవం సద్గురు సంత శ్రీసేవాలాల్‌మహారాజ్ జయంతి ఫిబ్రవరి 15న సెలవు దినంగా ప్రకటించాలని లంబాడీ హక్కుల పోరాట సమితి యాదాద్రి భువనరిగి జిల్లా అధ్యక్షులు భూక్యా సంతోష్‌నాయక్ మాట్లాడుతూ .. సేవాలాల్ జయంతిని అదికారికంగా గుర్తించి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. రాష్ట్రంలో అత్యధిక జనాభా శాతం ఉన్న లంబాడీల ఆత్మగౌరవాన్ని గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా సెలవుదినం ప్రకటించి సేవాలాల్ మహారాజ్ జయంతికి తెలంగాణ ప్రభుత్వం కోటి రూపాయలు మాత్రమే ఇస్తుందని, 13 వేళా తండాలకు ఈ నిధులు చేరితే ఒక తండాకు కేవలం రూ.760 నుండి రూ.1500లు వరకు మాత్రమే వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి కేసిఆర్ దీనిని గుర్తించి తగిన నిధులు సమకూర్చాలని విజ్ఞప్తి చేస్తూ, అలాగే తండాలో ఉన్న దేవాలయాలకు ధూప దీప నైవేద్యాలతో పాటుగుడిలో సేవలందించే సాదువులకు ప్రతి నెల గౌరవ వేతనం అందించాలని, బంజారా సంస్కృతిపరిరక్షణకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో లంబాడీ

హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు శ్రీహరినాయక్, జిల్లా నాయకులు శేఖర్ నాయక్, వినోద్ నాయక్, శ్రీకాంత్‌నాయక్, వీరు నాయక్, తదితరులు పాల్గొన్నారు

ప్రజాగోస బిజేపీ భరోసా నినాదంతో బీజేపీ కార్నర్ సమావేశాలు నిర్వహిద్దాం

వలిగొండ, ప్రభాతవార్త :

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు గురువారం నుండి 25వ తేదీ వరకు మండలంలోని శక్తి కేంద్ర ఇంచార్జ్‌ల కార్నర్ సమావేశంలను ప్రజాగోస బిజేపీ భరోసా అనేనినాదంతో నిర్వహించాలని, అందులో భాగంగా మండల కేంద్రంలోని సీఎన్ రెడ్డి కాంప్లెక్స్‌లో శక్తి కేంద్ర ఇంచార్జ్‌ల సన్నాహక సమావేశంను ఏర్పాటు చేయడం జరిగిందని ప్రజాగోస బిజేపీ భరోసా ప్రోగ్రాం మండల కో.ఆర్డినేటర్ సీ.ఎన్.రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా సీ.ఎన్.రెడ్డి మాట్లాడుతూ .. మండలంలోని శక్తి కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు తెలియచెప్పే విధంగా కార్నర్ సమావేశాన్ని ఏర్పాటు చేసి మండలంలోని ఫిబ్రవరి 10 నుండి 25 వరకు విజయవంతం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల అద్యక్షులు నాగేల్లి సుధాకర్‌గౌడ్, పార్లమెంట్ కన్వీనర్ బంధారపు లింగస్వామి, జిల్లా ఉపాధ్యక్షులు దంతూరి సత్తయ్య, ఏలే చంద్రశేఖర్, అసెంబ్లీ కో.ఆర్డినేటర్

రాచకొండ కృష్ణ, బిజేపీ నాయకులు సీలోజు శ్రీరాములు, కనతాల అశోక్‌రెడ్డి, బచ్చు శ్రీనివాస్, బంధారపు రాములు, మండల ప్రధాన కార్యదర్శి మారోజు అనిల్‌కుమార్, వెలిమినేటి వెంకటేష్, వట్టిపల్లి సంతోష్, పాక పుల్లయ్య, బోడిగే ఆనంద్, దయ్యాల వెంకటేష్, ఆవుల శ్రీనివాస్,

మృతుడి కుటుంబానికి ఆర్థికసహాయం

గుండాల, ప్రభాతవార్త :

మండలంలోని పెద్దపడిశాల గ్రామంలో ఇటీవల మృతిచెందిన కావటి లింగన్న, బోలి లచ్చమ్మ కుటుంబాలకు స్థానిక ఎంపీటీసీ కొర్న నరేష్ ఒక్కొక్కరికి రూ.5వేల చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆకుల ఆంజనేయులు, బండెల ప్రమోద్, మల్లెబోయిన రమేష్, ఆకుల మహేందర్, మల్లేష్, ఉదయ్, రమేష్, సోమిరెడ్డి, సోమయ్య, బాలమన్ను, జక్కుల శ్రీను, ముత్తయ్య,యాగం శ్రీను, పరుశురాములు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

వలిగొండ, ప్రభాతవార్త :

మండలంలోని మొగిలిపాక గ్రామానికి చెందిన జడిగే బాలమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు ముద్దసాని కిరణ్‌రెడ్డి గురువారం కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో భిక్షపతి, సింగిల్ విండో వైస్ చైర్మన్ జడిగే భిక్షపతి, జడిగే సత్యరాములు, విష్ణుచారి పాల్గొన్నారు.

10వ తరగతి స్థాయి విద్యార్థులకు టాలెంట్ టెస్టు

మోత్కూరు, ప్రభాతవార్త :

మోత్కూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు జిల్లా స్థాయి టాలెంట్ టెస్టును నిర్వహిస్తున్నామని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బుర్రు అనిల్‌కుమార్ తెలిపారు. మోత్కూరులో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ... తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఏప్రిల్ నెలలో జరగబోయే 10వ తరగతి విద్యార్థులకు పరీక్షల పట్ల భయాందోళనకు గురి కాకుండా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులకు జిల్లా స్థాయి టాలెంట్ పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. రానున్నరోజుల్లో మంచి ప్రాధాన్యతను కనబర్చి మంచి భవిష్యత్తును విద్యార్థులు అవరోధించాలని ఆయన అన్నారు. తెలంగాణ బడ్జెట్‌లో విద్యకు 30 శాతం నిధులు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఇంజప్రశాంత్, నాయకులు సతీష్, సైదులు, నగేష్, తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగును విజయవంతం చేయండి

మోత్కూరు, ప్రభాతవార్త :

మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని ముధిలాపురం గ్రామంలో గురువారం మున్సిపల్ చైర్మన్ తీపిరెడ్డి సావిత్రమ్మ కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ.. కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మున్సిపాలిటీ ప్రజలు కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సీ.శ్రీకాంత్, వార్డు కౌన్సిలర్ మల్లిపెద్ది రజిత, వైద్య సిబ్బంది డాక్టర్ హేమంత్, మున్సిపల్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

వడ్డెర సంఘం నాయకుల అరెస్టు

తుర్కపల్లి, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర వడ్డెర సంఘం పిలుపుమేరకు ఛలో అసెంబ్లీ ముట్టడి ఉన్నందున వడ్డెరలను ముందుగానే అరెస్టు చేయడం విడ్డూరమని వడ్డెర సంఘం నాయకులు అన్నారు. వడ్డెరలను బీసీ ఏ కేటగిరి నుండి తొలగించి ఎస్టీలో చేర్చాలనే నినాదంతో గురువారం అసెంబ్లీముట్టడికి బయలుదేరిన తుర్కపల్లి మండల వడ్డెర సంఘం నాయకులను తుర్కపల్లి పోలీసులు అరెస్టు చేశారు.ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం నాయకులు ఓర్సు భిక్షపతి, వల్లెపు మహేందర్, శివరాత్రి జాంగిర్, పల్లపు నర్సింహులు, బోసు కృష్ణ, పల్లకి లక్ష్మయ్య, వల్లెపు అంజయ్య పల్లపు ప్రసాద్, శివరాత్రి విజయ్, పల్లపు కనకయ్య, శివరాత్రి భిక్షపతి, పల్లపు బాల నర్సింహులు, పల్లపుచిన్న కనకయ్య, పల్లపు నర్సింహులు

కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామ కమిటీల ఎన్నిక

పెద్దవూర, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:

మండలంలోని పర్వేదుల గ్రామంలో గురువారం టిపిసిసి, డిసిసిల పిలుపు మేరకు కుందూరు జానారెడ్డి గారి ఆదేశానుసారం కాంగ్రెస్ నూతన కమిటీలు నియమించారు. ఈ కమిటీలు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, మండలాధ్యక్షుడు పబ్బు యాదగిరి, మాజీ ఎంపిపి రమావత్ శంకర్‌నాయక్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గడ్డంపల్లి వినయ్‌రెడ్డి, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పగడాల నాగరాజు, డైరెక్టర్ చీనా సమక్షంలో గురువారం కమిటీని నియమించారు. నూతన గ్రామకమిటీ అధ్యక్షునిగా నీలకంఠ శ్రీరాములు, వర్కింగ్ అధ్యక్షునిగా కల్లూరి శశిపాల్‌రెడ్డి, గౌరవాధ్యక్షులు ఇంద్రకంటి వెంకటయ్య, సలహాదారులుగా దండా కాశిరాంరెడ్డి, ఉపాధ్యాక్షులుగా భూతరాజు భిక్షం, మరొక ఉపాధ్యాక్షుడిగా చిలకల రాము, దండ లచ్చిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా దేవసాని శశిపాల్‌రెడ్డిలు ఎంపికకైయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికైన వారు



మాట్లాడుతూ పర్వేదుల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు.

కంటివెలుగు శిబిర స్థల పరిశీలన

చింతపల్లి,9ఫిబ్రవరి, ప్రభాతవార్త:

మాల్ పట్టణ కేంద్రం గోడుకొండ్ల గ్రామ పంచాయితీలో ఈ నెల 13వ తేదీన నిర్వహించే కంటివెలుగు శిబిర స్థలాన్ని గురువారం మండల ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారిని శ్రీదేవి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెండో విడత కంటివెలుగులో భాగంగా మాల్ పట్టణంలో 20రోజులపాటు శిబిరం గ్రామపాలకవర్గం ఆధ్వర్యంలో కొనసాగుతుందని అన్నారు. 18 సంవత్సరాలు పైబడినవారు,చూపు మందగించినవారు సత్వరమే ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని,ప్రజలంతా వైద్య సిబ్బందికి సహకరించాలని కోరారు. పరీక్షల అనంతరం ఉచితంగా కళ్ల అద్దాలు, మందులు పంపిణి చేసి,అత్యవసరం అయితే మెరుగైన వైద్యం హైద్రాబాద్‌లోని ప్రభుత్వ కంటి ఆసుపత్రులకు పంపడం జరుగుతుందని అన్నారు. చింతపల్లి గ్రామ పంచాయితీలో నిర్వహిస్తున్న కంటివెలుగు శిబిరం

నేటితో(శుక్రవారం) ముగుస్తుందని, మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.ఆమె వెంట వైద్య సిబ్బంది యాదయ్య, గోడుకొండ్ల తిరుపతయ్య ఉన్నారు.

ఎదలకు అండగా పిల్లి రామరాజు యాదవ్

తిప్పర్తి,9ఫిబ్రవరి, ప్రభాతవార్త:

పేద ప్రజల బాగుకోసం పరితపిస్తూ వారికి అండగా ఉంటూ ఆర్థిక తోడ్పాటు అందిస్తున్నారు పిల్లి రామరాజుయాదవ్.నల్లగొండ నియోజకవర్గ పరిధిలో వివిద కారణాలతో చనిపోయిన కుటుంబాలకు, అనారోగ్యానికి గురైన కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేస్తున్నారు బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా ప్రెసిడెంట్, ఆర్‌కెఎస్ ఫౌండేషన్ చైర్మన్,8వ వార్డు కౌన్సిలర్ పిల్లి రామరాజు యాదవ్.గురువారం తిప్పర్తి మండల కేంద్రం సైదాబావి గూడెంకు చెందిన ఏశాబోయిన అంజయ్య యాదవ్ కుటుంబానికి 10వేలు,మరిగూడెం గ్రామానికి చెందిన బొంగరాల లింగయ్య కుటుంబానికి 10వేలు,నూకలవారి గూడెం గ్రామానికి చెందిన నూకల పరమేష్ కుటుంబానికి 10వేలల రూపాయల ఆర్థిక సహాయం ఆయన అందజేశారు. అదేవిదంగా తిప్పర్తి మండల కేంద్రం ఎస్సీ కాలనీకి మేడి నాని కుటుంబానికి 5వేలు, జంగారెడ్డిగూడెంలో మచ్చపోతుల నాగయ్య కుటుంబానికి

10వేలు,భీమనబోయిన వెంకయ్య కుటుంబానికి 5వేలు,కుంభం రామచంద్రయ్య కుటుంబానికి 5వేలు,బొజ్జ యాదయ్య కుటుంబానికి 3వేలు, మైనం ఆండాలు కుటుంబానికి 2వేలు అందజేశారు. అనంతరం నల్లగొండ మండలం అన్నారెడ్డి గూడెంకి చెందిన తీగల నాగరాజు కుటుంబానికి 10వేల ఆర్థిక సహాయం అందించారు. మొత్తంగా70వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.

సస్య రక్షణ చర్యలు చేపట్టాలి: ఎడిఎ నాగమణి

మిర్యాలగూడ రూరల్, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

యాసంగిలో సాగు చేసున్న వరిపంటలపై వాతావరణ పరిస్థితుల దృష్ట్యా తెగుళ్లు సోకుతున్నాయని, వాటిని పంటలను కాపాడేందుకు వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు సూచనలు పాటించాలని మిర్యాలగూడ వ్యవసాయ సహాయ సంచాలకులు పోరెడ్డి నాగమణి అన్నారు. గురువారం మిర్యాలగూడ మండల రాయినిపాలెంలో పురుగు లక్ష్మినారాయణ సాగు చేసిన పంట పొలానికి సోకిన తెగుళ్లను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రైతులు అధిక మోతాదులో యూరియాను వాడకుండా సస్య రక్షణ చర్యలు చేపటాలన్నారు. రసాయనిక ఎరువుల వినియోగంలో వ్యవసాయాధికారులు సూచించిన మందులనే పిచికారి చేయాలన్నారు. ఆమె వెంట ఎఇఓ సప్పనరెడ్డి,

కంటి వెలుగు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

మిర్యాలగూడ క్రైం,ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మిర్యాలగూడ డివ్యూటీ డిఎంహెచ్ఓ కేసా రవి తెలిపారు. గురువారం పట్టణంలోని 5వ వార్డు కంటి వెలుగు శిబిరాన్ని కౌన్సిలర్ ముదిరెడ్డి నరసిరెడ్డితో కలిసి ప్రారంభించారు. 18 ఏళ్ల నిండిన వారందరికి ఉచిత కంటి పరీక్షలు చేసి కళ్లద్దాలు పంపిణీ చేస్తున్నట్లు పేరొ క్నారు. అపరేషన్ అవసరం ఉన్న వారికి ప్రభుత్వ అసుపత్రికి పంపిస్తారన్నారు. ఎంఇఓ బాలాజీనాయక్, జానకిరెడ్డి, శ్రీనివాస్, కిరణ్, రామచంద్రారెడ్డి , డాక్టర్ శిరీష, శ్రీధర్, బండ్ల రాంబాబు, విజయలక్ష్మి, మాధవి పాల్గొన్నారు.

వాల్ పోస్టర్ ఆవిష్కరణ

పెద్దవూర, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:

గ్రామపంచాయతీ కార్యాలయం పెద్దవూర గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలపై ఫిబ్రవరి 12వ తేదీ నుంచి జరిగే పాదయాత్ర సంబందించిన పోస్టర్లు గ్రామపంచాయతీ కార్యాలయంలో గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాదయాత్రను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులు వి. ప్రభాకర్, వెంకటయ్య, సైదమ్మ, యాదమ్మ, శంకర్, అలివేలు, హనుమంత్, ప్రభాకర్, కేశవులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐ వీరబాబును సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

కొండమల్లేపల్లి,9ఫిబ్రవరి, ప్రభాతవార్త:

బదిలీపై వచ్చిన ఎస్ఐ వీరబాబును గురువారం కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో చిన్నఅడిశర్లపల్లి సర్పంచ్ గడ్డం శ్రీరాములు,చింతకుంట్ల సర్పంచ్ పంది రుద్రమ్మ శ్రీను, కుర్రోని తండా సర్పంచ్ కొర్ర లచ్చిరాం నాయక్, దేవరోని తండా సర్పంచ్ రాకేష్ నాయక్, ఉపసర్పంచ్ పాండు నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎదుల్ల ఎల్లయ్య, యాదిరాంనాయక్, ఉన్నారు.

వేతనాలు చెల్లించేదెప్పుడు..మా వెతలు తీరేదేన్నడు..

మిర్యాలగూడ రూరల్, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

ఉద్యోగుల జీతాలు వెంటనే చెల్లించాలని ఉపాధ్యాయ సంఘం జిల్లా నాయకులు గుడిపాటి కోటయ్యయాదవ్ అన్నారు. గురువారం స్థానికంగా అయన మాట్లాడుతూ 9వ తారీఖు నాటికి కూడా ఉద్యోగుల జీతాలు రాక నెల నెల చెల్లించాల్సిన పాల బిల్లు, ఇటి అద్దె, బ్యాంకు రుణాలు, కుటుంబ ఖర్చులు, పిల్లల ఫీజు చెల్లింపులకు ఇబ్బంది పడుతున్నారని వాపోయారు. దేశంలోనే అత్యంత ధనవంతమైనటువంటి రాష్ట్రంగా ఉన్న తెలంగాణ నేడు అప్పులమయమై ఉద్యోగుల జీతాలు, అసరా పెన్షన్లు కళ్యాణలక్ష్మి, రైతుబంధు, రైతుభీమా వంటి పథకాలకు డబ్బులు లేక బంగారు తెలంగాణ కాస్త బాధల తెలంగాణగా మారిందని వాపోయారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి ప్రజలకు న్యాయం చేయాలని, ఉద్యోగుల, ఉపాధ్యాయుల జీతాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మాలి జగన్మోహన్, ఏలేటి వినోద్‌కుమార్, కుంచారపు శ్రీధర్‌కుమార్, లగిశెట్టి చైతన్య, లత, నల్లమేకల వెంకయ్యముదిరాజ్, చాడా విజయనిర్మల, వీరయ్య తదితరులు

-అడపిల్లలకు సుకన్య సమృద్ధి
యోజన పథకం

మిర్యాలగూడ అర్బన్, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

బిఎల్ఆర్ బ్రదర్ ్స తరుపున అడపిల్లలకు అరి్థక భరోసా కలి ్పస్తా్తమని మిర్యాలగూడ మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లో్లర్లీడర్ బత్తు ్తల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) అన్నారు. కాంగ్రెస్ కౌని ్సలరు ్లు, అభిమానులతో కలిసి గురువారం అయన నివాసంలో ఏరా ్పటు చేసిన సమావేశంలో మాటా ్లడుతూ సుకన్య సమృది ్ధ యోజన పథకం నియోజకవర ్గ వ్యాప ్తంగా 0-10 ఏళ్ ్ల వయసు కలిగిన బాలికలను గురి ్తంచి వారికి పోస్టా ఫీస్లో ఖాతాలు తెరుస్తా్తమన్నారు. ఈనెల 18న బిఎల్ఆర్ బ్రదర్ ్స తరుపున ఎంత జమ చేస్తా్తమన్న విషయాన్ని ప్రకటిస్తా్తమన్నారు. పార్టీ మారు ్ప గ్రూపు తగాదాలపై విలేకరులు అడిగిన ప్రశ్నలకు బిఎల్ఆర్ సమాధానం ఇస్తూ తాను కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతానని, కాంగ్రెస్ అధిష్టానం అదేశాల మేరకు పనిచేస్తూ తన అసకి ్త మేరకు బిఎల్ఆర్ బ్రదర్ తరుపున సేవా కార్యక్రమాలు చేపడుతామన్నారు. గ్రూపు తగాదాలు కాంగ్రెస్ పార్టీలో సహజమన్నారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్రెడ్డి , జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి చిలుకూరు బాలు, కౌని ్సలరు ్లు అనిత, నాగలక్ష్మి, దేశిడి శేఖర్రెడ్డి , రామకృష ్ణ, జానిపాషా(క్రికెటర్), రవినాయక్తో పాటు మహిమూద్, బ్లా ్లక్ కాంగ్రెస్ అధ్యక్షులు తమ్మడబోయిన అరు ్జన్, మిర్యాలగూడ నియోజకవర ్గ అధ్యక్షులు అజారుద్దీన్, గౌస్, గోదాం జానకిరాంరెడ్డి,శ్రీనివాస్, పోలగాని వెంకటేష్, అబు ్థల్లాతదితరులు పాల్గొన్నారు.

కస్తూరి ఫౌండేషన్ సహకారంతో విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

చండూరు, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

మండలంలోని పుల్లెంల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు గురువారం రాబోయే వార్షిక పరీక్షల దృష్ట్యా కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ కస్తూరి శ్రీ చరణ్ సహకారంతో విద్యార్థులకు స్టడీ మెటీరియల్ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల కోసమే కస్తూరి ఫౌండేషన్ పనిచేస్తుందని తెలిపారు. విద్యార్థులు శ్రద్ధగా చదువుకుని రాబోయే వార్షిక పరీక్షల్లో మంచి గ్రేడ్లు సంపాదించి వారి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. అదే కస్తూరి ఫౌండేషన్ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు మహేష్, పిన్నింటి నరేందర్రెడ్డి, నవీన్రెడ్డి, వీరమళ్ల కార్తీక్గౌడ్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మహిళ ఉత్పత్తిదారుల సంఘం కంపెనీ పరిశీలన

మాతనకల్, ఫిబ్రవరి 9,

ప్రభాతవార్త: మండల కేంద్రంలో మహిళ ఉత్పత్తిదారుల సంఘం కంపెనీ లిమిటెడ్ను గురువారం డిల్లీ కేంద్రం నుండి లీడ్ సెక్రటరీ అభిషేక్ జోషి, రాష్ట్ర కేంద్రం నుండి సెల్ప్ రజిత, సీఓ నవీన్లు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉత్పత్తిదారుల రిజిస్టర్లను వ్యాపార నిర్వహణ సంబంధ విషయాలను పరిశీలించి వివరాలను అడిగి

నిధుల దుర్వినియోగంపై ఏపీఓ వెంకటయ్య సస్పెండ్

మెతె, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:

మండల కేంద్రంలో జాతీయ ఉపాధి హామీ పథకంలో ఏపీఓ వి. వెంకయ్యను నిధుల దుర్వినియోగం చేయడంపై జిల్లా డీఆర్డిఏ అధికారి కిరణ్కుమార్ విధుల నుండి తొలగిస్తూ సస్పెండ్ చేస్తున్నట్లు గురువారం ఉత్తర్వులు విడుదల చేశారు. ఈ ఉత్తర్వుల్లో ఆయన గతంలో నడిగూడెం మండలంలో జాతీయ ఉపాధి హామీ పథకంలో 2019/2020, 2020/2021, 2021/2022 వరకు ఏపీఓగా పనిచేస్తూ ఉపాధి హామీ పథకంలో వర్క్సైట్ బోర్డులకు సంబంధించిన పని సూచికలను ఏర్పాటు చేయకుండా ప్రభుత్వ నిధులను కంప్యూటర్ ఆపరేటర్ రాకేష్తో కలిసి అట్టి డబ్బులను తన సొంత అవసరాలకు వాడుకున్నట్లు సంబంధించిన ఎంపీడీఓ ఆరోపించారని తెలిపారు. ఎలాంటి రికార్డు లేకుండా పనులు చేయకుండా అక్రమంగా దారి మళ్లించిన 4 లక్షల 92,200 ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేశారని లేఖను గ్రామీణ అభివృద్ధి శాఖకు సమర్పించారు. 173 వర్క్ సైట్ బోర్డులకు రూ.2,82,600 కి బదులుగా (231) వర్క్ సైట్ బోర్డులకు 4,99,800 లకు అనగా అదనంగా 2,17,200 లకు పనులు జరగకుండానే, ముందస్తు అనుమతులు లేకుండానే చెల్లించినందున, (173) వర్క్ సైట్ బోర్డులకు కేవలం పోటోల ఆధారంగానే ఎఫ్టీఓలు, బిల్లులు ఎంబిలు, పే ఆర్డర్లు, ఎటువంటి ఇతర ఆధారాలు లేకుండా బిల్లులు క్లెమ్ చేసినందుకు, కార్యక్రమ అధికారి నడిగూడెం గారి ముందస్తు అనుమతి నోట్ ఫైల్ లేకుండా రెండు సంవత్సరాలుగా ఆఫీస్ అడ్మినిస్ట్రేషన్ నిధుల నుండి రూ. 2,75,000 లకు కంప్యూటర్ ఆపరేటర్తో కలిసి అక్రమంగా డ్రా చేసి స్టాక్ రిజిస్టర్, బిల్లు లేకుండా ఎకౌంట్ ఒకరిది, దానికి మరొకరి వేసి తప్పుడు బిల్లులు పెట్టి, దొడ్డి దారిన నిదులు మళ్లించి తమ సొంత బ్యాంకు ఖాతాలకు చెల్లించినందున, (231) సైట్ బోర్డ్లకు 4,99,800 చెల్లించిన ప్రభుత్వ నిధులు వాటి పంపకాలపై సిబ్బంది మద్య తగువుపై, వివిధ దినపత్రికల్లో, చరవాణి సంబాషణల రికార్డులు, సామాజిక మాధ్యమాల ద్వారా ప్రసారం అవుతూ శాఖ యొక్క పేరు ప్రతిష్టలను భంగం కలిగించినందుకు, పై అభియోగాలను అనుసరించి వారిని విదుల నుండి తాత్కాలికంగా తొలగిస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ మేరకు నిదుల దుర్వినియోగంపై 15 రోజుల్లోగా సంజాయిషితో పాటు వివరణ ఇవ్వాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

వక్స్ బోర్డు భూములను రక్షించాలి: ఎండీ జహంగీర్

ఆలేరుటౌన్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:

కొలనుపాక గ్రామంలోని వక్స్ బోర్డు భూములను రక్షించడంలో ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్యం వీడాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ అన్నారు. గురువారం స్థానిక పట్టణ కేంద్రంలో టీఎన్జీ భవనంలో జరిగిన అవాజ్ జిల్లా అధ్యక్షులు ఎంఏ ఎగ్బల్ అద్యక్షతన అఖిల పక్షం రౌండ్ టేబుల్ సమావేశంకు హాజరై ఈ సంరద్భంగా వారు మాట్లాడుతూ కొలనుపాక గ్రామంలోని సర్వే నెంబర్ 1646, 1647 లోని వక్స్ బోర్డ్ భూములను కబ్జా బారి నుండి రక్షించాలని భూముల సంబంధించి హైకోర్టు తీర్పు ఎక్స్ బోర్డుకు అనుకూలంగా వచ్చినప్పటికి హైకోర్టు తీర్పును అమలు చేయవలసిన ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని దీనివల్ల కబ్జాదారులకు ఎదురులేకుండా పోయిందని అన్నారు. ఉన్నత అధికారులు ఇప్పటికైనా స్పందించి కొలనుపాక గ్రామంలో దాదాపుగా 13 ఎకరాల 38 గుంటల భూమిని కబ్జా కాకుండా కాపాడాలని లేనియెడల సీపీఎం పార్టీ భవిష్యత్తులో అన్ని రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలను కలుపుకొని భూ రక్షణ ఉద్యమాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో

జనార్దన్, సీపీఐ జిల్లా కార్యదర్శి సబ్బులు చెక్క వెంకటేశ్, టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేషం, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎంఏ ఏజాజ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నీలం వెంకటస్వామి, మాజీ ఎంపీటీసీ ఎండీ జైనద్దీన్, సీపీఎం మండల కార్యదర్శి దూపటి వెంకటేష్ పాల్గొన్నారు.

ఛలో హైదరాబాద్ మహాధర్నాకు వెళ్తున్న కత్తుల అరెస్టు

చిట్యాలరూరల్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:

గత ఎన్నికల్లో సీఎం కేసీఆర్ పేదలకు ఇచ్చిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల హామీని నెరవేర్చాలని లేకుంటే ఇళ్ల స్థలాలు కేటాయించి ఇంటి నిర్మాణానికి రూ.5లక్షల నిధులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ప్రజా సంఘాల పోరాట వేదిక ఛలో హైదరాబాద్ పిలుపు మేరకు గురువారం ఇందిరాపార్కు వద్ద జరిగే మహాధర్నాకు వెళ్తున్న గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యవర్గ సబ్యులు కత్తుల లింగస్వామిని చిట్యాల పోలీసులు అరెస్టు చేసి సాయంత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు ఇచ్చిన హామీ నెరవేర్చాలని శాంతియుతంగా ధర్నాకు వెళ్తుంటే అరెస్టు చేయడం ఆ ప్రజాస్వామికం అని అన్నారు. ఎన్ని నిర్భందాలకు ఎదురైన సీపీఎం పార్టీ వ్యకాసం నిరంతరం ప్రజల పక్షాన ఉండి పోరాటాలు నిర్వహిస్తుందని తెలిపారు.

ముత్యాలమ్మ ఆలయ అభివృద్ధికి విరాళం అందజేసిన వాడ్త్యా రమేష్ నాయక్

దేవరకొండ, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:

దేవరకొండ పట్టణంలో పాట బజార్లో కొలువైన శ్రీ ముత్యాలమ్మ పురాతన ఆలయ అభివృద్ధికి గురువారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వాడత్య రమేష్ నాయక్ తన వంతు సహకారంగా రూ.2,50,000 ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా రమేష్నాయక్ మాట్లాడుతూ దేవాలయాన్ని అభివృద్ధి చేయడం నా పూర్వజన్మ సుకృతం అని అన్నారు. దైవం ముందు అందరం సమానమేనన్నారు. ఈ పురాతన ఆలయానికి నా వంతుగా కృషి చేస్తానని, విరాళం అందజేయడం సంతోషంగా ఉందన్నారు. అమ్మవారి కృప కటాక్షాలు నియోజకవర్గ ప్రజలై ఉండాలని రమేష్ నాయక్ ఆకాంక్షించారు. అనంతరం రమేష్ నాయక్కు ఆలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలుపుతూ శాలువాతో సత్కరించారు. నేతాల వెంకటయ్య, గుండాల అంజయ్య, రాపోలు నిరంజన్, వేణు, నిమ్మల గణేస్, వంగ శ్రీను, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

హాత్ సే హాత్ పాదయాత్రలో పాల్గొన్న ఆలేరు కాంగ్రెస్ నాయకులు

ఆలేరుటౌన్, పిబ్రవరి 9, ప్రభాతవార్త:

ఆలేరు ప్రభాతవార్త ఆలేరు నియోజకవర్గంలోని గుండాల మండలం సుద్దాల గ్రామంలో హాత్ సే హాత్ పాదయాత్రకు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మల్లెల శ్రీకాంత్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు గురువారం పాదయాత్రకు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో గాజుల దశరథ, బండు జహంగీర్,

ఉట్కూరి సురేష్, కంతి నాగరాజు, అందే అఖిల్, కర్రె మహేస్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

పాడి గేదెలకు సోకే వ్యాధులపై దృష్టి సారించాలి

తుంగతుర్తి, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:

పాడి గేదెలను ప్రస్తుత సీజన్లో సోకే వ్యాదులపై రైతులు దృష్టి సారించాలని పశువైద్యాధికారి డి. శ్రీనివాస్‌రావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో పాడి గేదెలకు సోకే వ్యాదులపై వాటి నివారణ కోసం వాక్సినేషన్ వేయాలని రైతులకు అవగాహన కల్పించారు. పాడి రైతు బ్రూసెల్లా వ్యాక్సినేషన్ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పశు వైద్యాధికారి డి. శ్రీనివాస్‌రావు అన్నారు. ఈ సందర్భంగా 50 పశువుల దూడలకు వ్యాక్సిన్ నేషన్ చేయడం జరిగింది. అనంతరం పాడి రైతు ఎల్లబోయిన సుశీల సాగుచేసిన పది పచ్చిగడ్డి రకాలను, సాప్ట్ నేపియర్ రెడ్ నేపియర్, 4గ్రా బుల్లెట్ నేపియర్, జింజువా, స్థాయిలో ఏమట, సీఎస్‌వీ 33 ఎంఎఫ్, సీఎస్‌వి 20 ఎంఎఫ్, సూపర్ నేపియర్, ఎలిపెంట్ నేపియర్, పిల్లి పెసర, పాల స్టెల్లో స్కాప్రియానా గడ్డి రకాలను చూసి అభినందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రవి ప్రసాద్, సుష్మ బుచ్చిబాబు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

మునుగోడు, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

మండలంలోని కొంపల్లి, పలివెల గ్రామాల్లో, మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు గురువారం రాబోయే వార్షిక పరీక్షల దృష్టా కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ కస్తూరి శ్రీ చరణ్ సహకారంతో విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల కోసమే కస్తూరి ఫౌండేషన్ పనిచేస్తుందని తెలిపారు. విద్యార్థులు శ్రద్దగా చదువుకుని రాబోయే వార్షిక పరీక్షల్లో మంచి గ్రేడ్‌లు సంపాదించి వారి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. అదే కస్తూరి ఫౌండేషన్ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు మహేష్, పిన్నింటి నరేందర్‌రెడ్డి, నవీన్‌రెడ్డి, వీరమళ్ల కార్తీక్‌గౌడ్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న మున్సిపల్ చైర్మన్

నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

పట్టణంలో గురువారం ఒక వివాహ శుభాకార్యానికి హాజరయ్యేందుకు వెళ్తున్న మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ద్విచక్రవాహనంపై వెళ్తున్న వ్యక్తి అకస్మాత్తుగా కిందపడడం చూసి హుటాహుటిన దగ్గరికి వెళ్లి గాయపడ్డ వ్యక్తికి తీవ్ర రక్తస్రావం జరుగుతుండడంతో 108 అంబులెన్స్‌కు కాల్ చేసి జిల్లా ఆసుపత్రి వైద్యులకు ఫోన్ చేసి మాట్లాడి అత్యవసర చికిత్స అందించాలని సూచించారు. అంబులెన్స్ రావడానికి ముందే అటుగా వెళ్తున్న ఆటోలో గాయపడిన వ్యక్తిని ఆసుపత్రికి తరలించి మానవత్వాన్ని చాటుకున్నారు.

శక్తి కేంద్రాల బహిరంగ సభలను నిర్వహించాలి

నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

ఈ నెల 10వ తేదీ నుండి 25వ తేదీ వరకు బిజెపి రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు పట్టణంలో శక్తి కేంద్రాల బహిరంగ సభలను నిర్వహించాలని బిజెపి రాష్ట్ర కార్యదర్శి మాదగోని శ్రీనివాస్‌గౌడ్ పేర్కొన్నారు. గురువారం బిజెపి పట్టణ అధ్యక్షుడు మొరిశెట్టి నాగేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించిన బిజెపి కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టణంలోని చర్లపల్లి నుండి కార్యక్రమం ప్రారంభం అవుతుందన్నారు. నల్లగొండ పట్టణంలో 50 శక్తి కేంద్ర కూడళ్లలో ఈ మీటింగ్‌లు పెద్ద ఎత్తున నిర్వహించాలని, ప్రతి కార్యకర్త పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లెబోయిన శ్యాంసుందర్, పార్లమెంట్ కన్వీనర్ బండారు ప్రసాద్, సీనియర్ నాయకులు వీరెల్లి చంద్రశేఖర్, పోతేపాక సాంబయ్య, దాయం భూపాల్‌రెడ్డి, యాదగిరిచారి, కంచర్ల విద్యాసాగర్, చింత ముత్యాలరావు, అయితరాజు సిద్దు, ప్రజాప్రతినిధులు బొజ్జ నాగరాజు, కంకణాల నాగిరెడ్డి, చర్లపల్లి గణేష్, ఆవుల మధు, శక్తి కేంద్ర ఇంచార్జిలు, పట్టణ నాయకులు, బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు

ఇమ్యునైజేషన్‌లో జిల్లా ముందంజ

శాలిగౌరారం, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

చిన్న పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు ఇవ్వడంలో జిల్లా ముందంజలో ఉందని ఇమ్యునైజేషన్ జిల్లా అధికారి డాక్టర్ ఎస్. రామ్మోహన్‌రావు

అన్నారు. గురువారం ఆయన మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో వ్యాక్సిన్ నిల్వలను, సంబంధిత రికార్డులను పరిశీలించారు. చిన్న పిల్లలకు ఇచ్చే వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాధి నిరోధక టీకాలు నిరంతర కార్యక్రమమని తెలిపారు. టీకాలు ఇవ్వడంలో జిల్లాలో 97 శాతం నమోదైందన్నారు. మండలంలో కూడా ఈ కార్యక్రమం బాగుందన్నారు. అనంతరం మండలంలోని అడ్లూరు గ్రామంలోని పలు గృహాలను పరిశీలించి అక్కడ వారికి సేవలు లభించే విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. అక్కడ నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని పరిశీలించారు. ఆయన వెంట మండల వైద్యాధికారి వెంకన్న ఉన్నారు.

శివన్నగూడలో టిబి అవగాహన సదస్సు

మర్రిగూడ, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

మండల పరిధిలోని శివన్నగూడ గ్రామంలో గురువారం జాతీయ క్షయ వ్యాధి నివారణ మండల అధికారి ప్రేమ్‌కుమార్ ఆధ్వర్యంలో టిబి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా యాక్టివ్ కేస్ ఫైండింగ్(ఎసిఎఫ్) చేపట్టారు. టిబి వ్యాధి సోకే కారణాలు, వ్యాధి సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నివారణ, చికిత్స పద్దతులను గురించి ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్యమిత్రల రాష్ట్ర అధ్యక్షుడు గిరి యాదయ్య, ఆరోగ్య కార్యకర్త లక్ష్మి, ఆశా కార్యకర్తలు దుర్గ, శోభ, సుజాత, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

సామూహిక శ్రీమంతాలు

మర్రిగూడ, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

మండల పరిధిలోని కొట్టాల గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో గర్భిణీలకు సామూహిక శ్రీమంతాలు నిర్వహించారు. ఈ సందర భ్ంగా అంగన్‌వాడీ సూపర్‌వైజర్ పద్మ మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. గర్భిణీలు తేలికపాటి వ్యాయామం చేయాలని, ఉదయం, సాయంత్రం వేళల్లో కొద్ది సేపు నడక సాగించాలన్నారు. బాలింతలు ఆరు నెలల వరకు పిల్లలకు తల్లిపాలు మాత్రమే పట్టించాలని, ఆరు నెలల తరువాత తల్లిపాలతో పాటు అదనంగా పోషకాహారాన్ని అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ రజిత, ఆయా దుర్గమ్మ, విద్యార్థులు, తల్లులు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్యాన్ని వినియోగించుకోవాలి

నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

ఉచిత కంటి వైద్య శిబిరాన్ని పెన్షనర్లు ఉపయోగించుకోవాలని ట్రస్మా జిల్లా ప్రధాన కార్యదర్శి పందిరి శ్యాంసుందర్ కోరారు. నల్లగొండలో గురువారం ఆయన మాట్లాడుతూ మహాలక్ష్మి కంటి ఆసుపత్రిలో హైద్రాబాద్ వారు పెన్షనర్ల కోసం ఈ నెల 10న ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహిస్తున్నారని తెలిపారు. విశ్రాంత ఉద్యోగులందరూ ఉచితంగా నిర్వహించే కంటి పరీక్షలను నిర్వహించుకోవాలని ఆయన తెలిపారు. జిల్లా కేంద్రంలోని యుటిఎఫ్ కార్యాలయంలో నేడు పరీక్షలు నిర్వహిస్తున్నారని వైద్యం కోసం వచ్చే పెన్షనర్లు హెల్త్‌కార్డులు తీసుకుని రావాలని కోరారు. అవసరం ఉన్న వారికి ఉచితంగా మందులు అందించడంతో పాటు కళ్లద్దాలు కూడా ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. ప్రతి పెన్షనర్ కూడా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు.

కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్రాభివృద్ధి

నిడమనూరు, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీతోనే దేశం, రాష్ట్రాభివృద్ధి సాధ్యమని మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి అన్నారు. హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా గురువారం నిడమనూరు మండల కేంద్రంలో ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ చేపట్టే కార్యక్రమాల గురించి వివరించారు. అమలు కానీ హామీలతో ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని ఆయన ప్రజలకు వివరించారు. బడుగు బలహీనవర్గాలకు సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో అందాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు శంకర్‌నాయక్, కాంగ్రెస్ నాయకులు రంగసాయిరెడ్డి, జడ్పీటీసి రామేశ్వరి మట్టారెడ్డి విశ్వనాధుల రాణి రమేష్, వెంకట్ రాహుల్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అంకతి సత్యం, నాయకులు కృష్ణ, వివేక్‌బాబు, మజ్జిగపు వెంకట్‌రెడ్డి, సతీష్, కొత్తపల్లి యాదగిరి, అశోక్, శంకర్, విజయ్‌కుమార్, పుల్లయ్య, కొండా శ్రీనివాస్‌రెడ్డి, నాగిరెడ్డి, రవి తదితరులు పాల్గొన్నారు.

కెటిఆర్ తక్షణమే మంత్రి పదవికి రాజీనామా చేయాలి

మునుగోడు, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

ఇటీవల జరిగిన మునుగోడు ఉప ఎన్నికల్లో భాగంగా మునుగోడు నియోజకవర్గాన్ని దత్తత తీసుకుని సిరిసిల్ల, సిద్దిపేట నియోజకవర్గాల మాదిరిగా అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే నెంబర్‌వన్ నియోజకవర్గంగా చేస్తానని మాయమాటలు చెప్పి మరొకసారి ప్రజలను మోసం చేసిన కెటిఆర్ తక్షణమే తన మంత్రి పదవికి రాజీనామా చేసి మునుగోడు నియోజకవర్గ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని బిజెపి నాయకులు బోయ సురేష్ అన్నారు. మునుగోడు ప్రజల అభివృద్ధి కోసం ప్రభుత్వంపై కొట్లాడిన ఫలితం లేకపోవడంతో తన ఎమ్మెల్యే పదవికి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి రాజీనామా చేయగా ఉప ఎన్నికల్లో భాగంగా మంత్రి హోదాలో నియోజకవర్గం మొత్తం దత్తత తీసుకుని అభివృద్ధి చేస్తానని చెప్పిన కెటిఆర్ ఎక్కడ మీరు అని ప్రశ్నించారు. బిఆర్ఎస్ పార్టీ గెలిచి రెండు నెలలు గడుస్తున్నా నేటికీ ఎన్నికల్లో గెలవడానికి చెప్పిన మాటలు ఆచరణలో పెట్టరా అది మీకు సాధ్యం కాదా అని ప్రశ్నించారు. ఉప ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చాలని లేకపోతే ఎవరైతే మంత్రులు, ఎమ్మెల్యేలుగా ఇంచార్జిలుగా పనిచేశారో వారి దిష్టిబొమ్మలను ఆయా మండల కేంద్రాల్లో దగ్ధం చేస్తామని ఆయన హెచ్చరించారు.

రోడ్డు ప్రమాదంలో భార్య మృతి, భర్తకు తీవ్రగాయాలు

నాగార్జునసాగర్, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:

రోడ్డు ప్రమాదంలో భార్య మృతి చెందగా, భర్తకు తీవ్రంగా గాయపడిన సంఘటన నాగారు ్జనసాగర్‌లో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మైలపల్లి కాంచన (25), మల్లికార్జున దంపతులు వృత్తిరీత్యా రోజులాగా హిల్‌కాలనీ నుండి దెయ్యాలగండి వద్ద గల రిజర్వాయర్‌లో చేపలు పట్టుటకు వెళ్లే క్రమంలో హిల్‌కాలనీలోని నాట్కో క్వాటర్స్ వద్దకు రాగానే హైద్రాబాద్ నుండి కారంపూడి వెళ్లుతున్న కారు బలంగా ఢీకొట్టడంతో భార్య కాంచన అక్కడికక్కడే మృతి చెందగా భర్త మల్లికార్జున్‌కు తీవ్రగాయాలైయ్యాయి. గాయాలైన అతనిని స్థానికులు వెంటనే కమలా నెహ్రూ దవాఖానాకు తరలించారు. డాక్టర్ల సూచన మేరకు అక్కడ నుండి మెరుగైన వైద్యం కోసం నల్లగొండ దవాఖానాకు తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాంబాబు తెలిపారు.

నాగార్జునసాగర్ నియోజకవర్గ ఏఐబిఎస్ఎస్ ఉపాధ్యాక్షులుగా మంగ్తానాయక్

నాగార్జునసాగర్, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:

నాగారు ్జనసాగర్ నల్లగొండలో ఇస్లావత్ రామచంద్రనాయక్ అధ్యక్షతన జరిగిన ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం సమావేశంలో ఏఐబిఎస్ నియోజకవర్గ ఉపాధ్యాక్షులుగా రమావత్ మంగ్తానాయక్, నల్లగొండ జిల్లా ఉపాధ్యాక్షులుగా సపావత్ చంద్రమౌళిలను ఎన్నుకున్నారు. నియమింపబడ్డ ఇరువురికి నాగార్జునసాగర్ నియోజకవర్గ అధ ్యక్షులు భిక్షానాయక్, నందికొండ పట్టణాధ్యక్షుడు మోహన్‌నాయక్ గురువారం నియామక పత్రాన్ని అందజేశారు. చంద్రమౌళి నాయక్, నందికొండ మున్సిపాలిటీ 1వ వార్డు కౌన్సిలర్ రమావత్ మంగ్తానాయక్‌ల ఎన్నిక పట్ల గిరిజన నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

మౌళిక వసతుల కల్పనకు పెద్దపీట

చిట్యాల, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

మున్సిపాలిటీలోని అన్ని వార్డుల్లో మౌళిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ కోమటిరెడ్డి చిన్నవెంకట్‌రెడ్డి తెలిపారు. గురువారం పట్టణంలోని 4, 5, 6 వార్డుల్లో నూతనంగా నిర్మించబోయే ఓపెన్ డ్రైనేజి స్థలాన్ని ఆయా వార్డు కౌన్సిలర్లతో కలిసి పరిశీలించారు. విడతల వారీగా అన్ని వార్డుల్లో అభివృద్ధి పనులు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, నాయకులు పోకల

భాజపా బలోపేతమే లక్ష్యంగా పనిచేయాలి: పల్లపు బుద్దుడు

చిట్యాల రూరల్, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త



భాజపాను పోలింగ్ బూత్ స్థాయిలో సంస్థాగతంగా పటిష్టం చేయడమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని బిజెపి జిల్లా నాయకులు, శక్తి కేంద్రం ఇంచార్జి పల్లపు బుద్దుడు అన్నారు. మండలంలోని ఎలికట్టె గ్రామంలో భాజపా మండల ఉపాధ్యక్షుడు, పులుగు శ్రీనివాసులు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో బూత్ కమిటీలను ఎన్నుకున్నారు. 89వ బూత్ కమిటీ అధ్యక్షుడిగా చర్లపల్లి లింగస్వామి, 90వ బూత్ అధ్యక్షుడిగా గుడిపాటి సందీప్‌లతో పాటు 22 మందితో పూర్తి కమిటీని ఎన్నుకున్నారు. అనంతరం నూతన అధ్యక్షులకు నియామక పత్రాలను అందజేసి వారు మాట్లాడారు. బీజేపితోనే అభివృద్ధి సాధ్యపడుతుందని, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శవగోని దేవానంద్‌గౌడ్, గొలనుకొండ మదన్ మోహన్, అంజయ్య, నరేష్, నవీన్, శ్రీను, అనసూర్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి

చిట్యాల రూరల్, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

క్షేత్ర స్థాయి నుండి బిజెపి బలోపేతానికి ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని పార్టీ జిల్లా కార్యదర్శి వేదాంతం గోపీనాథ్, జిల్లా నాయకులు పల్లపు బుద్దుడు సూచించారు. మండలంలోని ఉరుమడ్ల, వెంబావి గ్రామాల్లో గురువారం ఆ పార్టీ గ్రామశాఖ సమావేశాలను నిర్వహించారు. ఈ సమావేశాలకు వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. రానున్న రోజుల్లో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. కేంద్ర ప్రభుత్వం అన్ని గ్రామాలను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. నిత్యం గ్రామాల్లోని ప్రజల సమస్యలను తెలుసుకుంటూ వాటిని పరిష్కరిస్తూ అందుబాటులో ఉండాలన్నారు. ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను వివరిస్తూ అందేలా చూడాలన్నారు. బూత్ కమిటీల ఎన్నిక:

మండలంలోని ఉరుమడ్ల గ్రామంలో పార్టీ గ్రామశాఖ సమావేశం అనంతరం బూత్ కమిటీలను ఎను ్నకున్నారు. 91వ బూత్ అధ్యక్షుడిగా ఉయ్యాల లింగస్వామి, 92వ బూత్ అధ్యక్షుడిగా ఈదుల పవన్, 93వ బూత్ అధ్యక్షుడిగా బొమ్మకంటి రాము ముదిరాజ్‌లతో పాటు 22 మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులకు నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమాల్లో పల్లపు ఇస్తారి, పాలకూరి వెంకన్న, పల్లపు బజారు, జనపాల జగన్, పాకాల అర్జున్, పల్లపు లింగయ్య, గుంటోజు పవన్, పల్లపు వెంకటేష్, బొడ్డు రాము, కొండ మహేష్, ఉయ్యాల ప్రశాంత్‌గౌడ్, పామనగుళ్ల వెంకన్న, గురిజ వెంకన్న, కొంపల్లి శివ, సిద్దగోని ఆశోక్, గుండు లింగస్వామి, పంతంగి భిక్షం, చింతకాయల రాము, పవన్ తదితరులు పాల్గొన్నారు.

రాంరెడ్డి మృతికి సీపీఎం నాయకుల నివాళి

చిట్యాల రూరల్, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

మండలంలోని వెలిమినేడు గ్రామానికి చెందిన సింగిల్‌విండో, పాలసంఘం మాజీ చైర్మన్ సుర్కంటి రాంరెడ్డి అనారోగ్యంతో మృతి చెందారు. గురువారం సీపీఎం సీనియర్ నాయకులు బొంతల చంద్రారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, మాజీ జడ్పీటీసి సభ్యులు పామనుగుల్ల అచ్చాలు గ్రామంలోని రాంరెడ్డి నివాసంలో మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీపీఎం నాయకులు, సింగిల్‌విండో, పాల సంఘం చైర్మన్‌గా చేసిన సేవలను కొనియాడారు. నివాళులర్పించిన వారిలో సీపీఎం మండల రూరల్ కార్యదర్శి ఆరూరి శ్రీను, గ్రామశాఖ కార్యదర్శి పంది నరేష్, నాయకులు శంభయ్య, సుర్కంటి బుచ్చిరెడ్డి, వివిధ పార్టీల నాయకులు అంశల సత్యనారాయణ, మాస రమేష్, బొంతల రామకృష్ణారెడ్డి, కావలి కృష్ణ, గంగదేవి సైదులు, బోరం శ్రీనివాస్‌రెడ్డి, కొండ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

గోడపత్రిక ఆవిష్కరణ

చిట్యాల, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

ఉద్దీపన ఫౌండేషన్ ఆధ్వర్యంలో నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే, ఉద్దీపన చైర్మన్ వేముల వీరేశం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉద్యోగ జాబ్‌మేళా గోడపత్రికను గురువారం చిట్యాలలో ఆవిష్కరించారు. టిఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు, మార్కెట్ కమిటీ చైర ్మన్ కాట వెంకటేశం మాట్లాడుతూ ఏడవ తరగతి నుండి పీజీ వరకు చదువుకున్న ప్రతి ఒక్కరూ స్కానర్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని తెలిపారు. నిరుద్యోగులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బట్టు ఐలేష్, మాజీ ఎంపిపి ఎద్దులపూరి కృష్ణ, ఏర్పుల పరమేష్, కుక్కల మోహన్, తాడూరు చంద్రం, గోపగోని నరసింహ, గోలి గణేష్, నూతి సైదులు, ప్రతాప్‌రెడ్డి, కొల్లోజి శ్రీనివాస్, నవీన్, సల్ల రాజు, నూనె శ్రీకాంత్, తెలుసూరి సైదులు తదితరులు పాల్గొన్నారు.

రహదారి దిగ్బంధనాన్ని విజయవంతం చేయాలి

చిట్యాల, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

ఎస్సీ వర్గీకరణపై కేంద్రం చేస్తున్న నిర్లక్ష్య వైఖరికి నిరసనగా ఈ నెల 13న జాతీయ రహదారి దిగ్బంధనాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇ ంచార్జి మేడి శంకర్ మాదిగ, ఎంఎస్పి ఇంచార్జి బకరం శ్రీనివాస్ మాదిగలు పిలుపునిచ్చారు. ఈ నెల 13న ప్రధాని హైద్రాబాద్ వస్తున్న సందర్భంగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా కార్యక్రమ గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎరసాని గోపాల్, సోముల పురుషోత్తం, బొజ్జ చిన్న, ముదిగొండ వెంకటేశ్వర్లు, పెరసాని సోమయ్య, పెరిక లింగస్వామి, పోకల అశోక్, పోకల యేసు తదితరులు పాల్గొన్నారు.

హస్టల్‌లను పరిశీలించిన అధికారి

ఆత్మకూరు (ఎం), ప్రభాతవార్త :

మండల కేంద్రంలోని బీసీ బాలికల వసతి గృహాన్ని జిల్లా వెనుక బడిన తరగతుల సంక్షేమ అధికారి పీ.యాదయ్య గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా వసతి గృహంలోని బాత్‌రూంలు, టాయిలెట్‌లు, రీడింగ్‌రూం, మంచినీటి వసతులను పరిశీలించారు. విద్యార్థినిలకు స్వచ్ఛందంగా సేవలందిస్తున్న యువ స్వచ్ఛంద సంస్థ సేవలను ఆయన కొనియాడారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల అందజేత

అడ్డగూడూరు, ప్రభాతవార్త :

అడ్డగూడూరు మండలంలోని పలు గ్రామాలకు చెందిన నలుగురు లబ్ధిదారులకు అనారోగ్య కారణాల దృష్ట్యా ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్నందుకు గాను ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆదుకునేందుకు ఖర్చుల నిమిత్తం ఎల్లంలా నరసయ్య, కంచనపల్లి గ్రామస్తులు, డీ.రాములు, జానకిపురం గ్రామస్తులు సారమ్మ, గట్టుసింగారం గ్రామస్తురాలు శిరీష, లక్ష్మీదేవీకాల్వగ్రామాలకు చెందిన నలుగురికి అడ్డగూడూరు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దర్శనాలఅంజయ్య, జడ్పీటీసీ శ్రీరాములు, జ్యోతిఅయోధ్య, మాజీ మార్కెట్ చైర్మన్ మహేందర్‌నాథ్, అరవింద్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, బిఆర్ఎస్ ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైజాగ్ కాలనీని పర్యాటక ప్రాంతంగా గుర్తించాలి

ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్

దేవరకొండ, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త: దేవరకొండ నియోజవకర్గంలోని నేరేడు గొమ్ము మండలంలో ఉన్న వైజాగ్ కాలనీని పర్యాటన ప్రాంతంగా గుర్తించి ఏకో టూరిజంగా అభివృద్ధి చేయాలని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ ప్రభుత్వాన్ని కోరారు. పర్యాటనశాఖ పద్దులపై అసెంబ్లీలో గురువారం జరిగిన చర్చలో ఆయన మాట్లాడారు. వైజాగ్ కాలనీలో టూరిజంకు మంచి అవకాశాలున్నాయన్నారు. వైజాగ్ కాలనీ వద్ద ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ఏకో టూరిజం పనులపై ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించకుండా స్వయంగా ప్రబుత్వమే నిర్వహించి వైజాగ్ కాలనీ పరివాహక ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని ఆయన కోరారు.

పత్తి, మిర్చి రైతులను ఆదుకోవాలి

అడ్డగూడూరు, ప్రభాతవార్త :

చెడిపల్లి రవీందర్, సీపీఐ మండల కార్యదర్శి చేడే భిక్షమయ్య, బొడ్డుగూడెం సీపీఐ గ్రామశాఖ కార్యదర్శి సోలిపురం నాగిరెడ్డి తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్షులు చీమల వెంకటరాములు, మండల యువజన సంఘం అధ్యక్షులు బెల్లి శ్రీకాంత్, మండల రైతు సంఘం సభ్యులుగా సుదర్శన్‌రెడ్డి, మండల రజన సంఘం అధ్యక్షులు నీలం సోమయ్య, లింగయ్య, యాదయ్య, పాండు, ఉషయ్య, తదితరులు పాల్గొన్నారు.

మండల వ్యాప్తంగా నూటికి 70 శాతం మంది పంటలపై ఆధారపడి వ్యవసాయం సాధిస్తున్నారని, వరి పంటల్లో అగ్గి తెగులు వలన నష్టపరిహారం చెల్లించాలని, అకాల వర్షం కారణంగా మిర్చి పంటలకు తెగుళ్ళు రావడం వలన అదిక దిగుబడి రాక తీవ్రంగానష్టపోయి రైతులకు పురుగుల మందు శరణ్యంగా ఆతన్మత్యలు చేసుకుంటున్నారని రైతు సంఘం ఆధ్వర్యంలో గురువారం అడ్డగూడూరు తహసిల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. మిర్చి మంటలకు క్వింటాకు రూ.30వేలు చొప్పున మద్దతు ధర ప్రకటించాలని డిమాండ్ చేశారు. మండలంలో బిక్కేరు వాఉలలో ఇసుక రవాణా నిలిపివేయాలని భూగర్భ జలాలు అంతరించి బావుల్లోబోర్లలో నీరు ఇంకిపోతుందని, రైతాంగాన్నిఆదుకోవాల్సి న ప్రభుత్వమే రోడ్డున పడవేస్తుందని తెలంగాణ రైతు సంఘం ఇసుక రవాణా నిలిపివేయాలని డిమాండ్ చేశారు. పత్తికి ప్రభుత్వం సీసీఐ కేంద్రాలు ఏర్పాటు చేసి క్వింటాకు రూ.15వేల చొప్పున కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. అడ్డగూడూరు మండలానికి బున్యాది కాలువ ద్వారా సాగునీరు అందించాలని, నత్తనడకన సాగుతున్న బూన్యాది కాలువ మరమ్మత్తులు పూర్తి చేయాలని, యాసంగి వడ్లను ప్రభుత్వం ఐకేపీ కేంద్రాల ద్వారా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు

ఆయిల్‌ఫామ్ సాగుకు రైతులు ముందుకురావాలి

జిల్లా కలెక్టర్ టి. వినయ్‌కృష్ణారెడ్డి

నల్గొండ కలెక్టరేట్, ఫిబ్రవరి 9,

రైతులు వరి పంటనే కాకుండా లాభదాయకరమైన ఆయిల్ పామ్ తోటల సాగుకు ముందుకు రావాలని, దీంతో అధిక లాభాలు పొందవచ్చని జిల్లా కలెక్టర్ కృష్ణారెడ్డి అన్నారు. నల్గొండ మండలం జికె అన్నారం గ్రామంలో ఆయిల్ ఫామ్ సాగుచేస్తున్న రైతు శ్యామల వ్యవసాయ క్షేతాన్ని, కనగల్ మండలం చర్లగౌరారం గ్రామంలోని రైతు విజయనాథ్ రెడ్డిల వ్యవసాయ క్షేత్రాలను ఆయన గురువారం వేర్వేరుగా సందర్శించారు. ఈ సందర్భంగా వారితో మాట్లాడి ఆయిల్ ఫామ్ పంట సాగు వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే ఉద్యానవన శాఖ అధికారులు, రైతులు ఆయిల్ పాం పంటల యొక్క సాగు వివరాలు కలెక్టర్‌కు వివరించారు. జిల్లాలో ఆయిల్‌పామ్ సాగుకు అనుకూలమైన నేలలు ఉన్నందున, నీటి వసతి ఉన్న రైతులు ఈ పంటల సాగుపై దృష్టి సారించాలన్నారు. ఆయిల్ పామ్ సాగుచేస్తున్న రైతులకు రాష్ట్ర ప్రభుత్వం మొక్కలు, ఎరువులు, డ్రిప్ పరికరాలకు నబ్సిడీ కల్పిస్తుందని, ప్రతి ఒక్కరు అవకాశాన్ని వినియోగించుకుని వరి పంటతో పాటు లాభదాయకమైన ఆయిల్‌పామ్ సాగుకు కూడా ముందుకు రావాలని కోరారు

ప్రకృతి వ్యవసాయం ద్వారా నేల ఆరోగ్యం పెరుగుతుంది

కెవికె గడ్డిపల్లి మృత్తిక శాస్త్రవేత్త కిరణ్

మోతె, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త: మండల పరిధిలోని సిరికొండ గ్రామంలో అరబిందో కృషి విజ్ఞాన కేంద్రం గడ్డిపల్లి వారి ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయంపై అవగాహణ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు మృత్తిక శాస్త్రవేత్త ఎ. కిరణ్ తెలిపారు. రైతులు ఉద్దేశించి మాట్లాడుతూ విదేశీ పరిజ్ఞానాన్ని వదిలిపెట్టి వ్యవసాయంలో పెట్టుబడిలేని ప్రకృతి వ్యవసాయంపై రైతులు దృష్టి సారిస్తే ఎన్నో ప్రయోజనాలుంటాయని తెలిపారు. పెరుగుతున్న భూతాపం, వాతావరణ మార్పులకు ప్రస్తుత వ్యవసాయ విదానం ప్రధాన పాత్ర పోషిస్తుందన్నారు. వీటిని ఎదుర్కొనే దీటైన పరిష్కారం స్వదేవీ పరిజ్ఞానంతో పెట్టుబడులేని ప్రకృతి వ్యవసాయం ఒక్కటేనన్నారు. ఈ కార్యక్రమంలో కెవికె శాస్త్రవేత్తలు ఏ కిరణ్, డి.నరేష్, డి. ఆదర్శ్, రావిపామాడ్ సర్పంచ్ శాములేటి కోటేష్, ఉపసర్పంచ్ కాకి మోహన్‌రెడ్డి, సిరికొండ సర్పంచ్ నూకల శ్రీనివాస్‌రెడ్డి, రైతులు జి రమేస్, జి. సుస్మిత, బి మధుసుదన్, డి. మధుసుదన్, పి. మల్లారావు, చిన్నబోయిన రమేష్ తదితరులు పాల్గొన్నారు.

దృష్టిలోపం ఉన్న వారిని ప్రోత్సహించాలి

జిల్లా కలెక్టర్ టి. వినయ్‌కృష్ణారెడ్డి

నల్గొండ కలెక్టరేట్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:

దృష్టిలోపం ఉన్నవారంతా కంటి పరీక్షలు చేయించుకునేలా ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ టి. వినయ్‌కృష్ణారెడ్డి అన్నారు. నల్గొండ పట్టణంలో ఓల్డ్ సీటి గాంధీ పార్కులో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వెలుగు శిబిరాన్ని గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన కంటి పరీక్షలకు వచ్చిన వారికి కల్పిస్తున్న సౌకర్యాలను, శిబిరం నిర్వహణ తీరును నిశితంగా పరిశీలించారు. నేత్ర పరీక్షలు చేయించుకునేందుకు ప్రతి రోజు ఎంత మంది వస్తున్నారు. కంటి అద్దాలు, మందులు సరిపడా నిల్వలు ఉన్నాయా అని వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకుకన్నారు. శిబిరాల వద్దకు వచ్చే బాదితులకు మెరుగైన సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట వైద్య సిబ్బంది ఉన్నారు.

నకిరేకల్‌లో జోరుగా హాత్‌సేహాత్ జోడో యాత్ర

కాంగ్రెస్‌పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇన్‌చార్జి దైద రవీందర్

నకిరేకల్, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

హాత్ సే హాత్ జోడో అభియాన్ యాత్రలో భాగంగా గురువారం నకిరేకల్‌లోని తాటికల్ రోడ్డు,తిప్పర్తి రోడ్డు, 17వ వార్డు, ఎస్‌సి కాలనిలో వివిధ వర్గాల ప్రజలను, నాయిబ్రాహ్మణులను, బట్టలు ఇస్త్రి చేసే శ్రమ జీవులను కలుసుకుంటు వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్‌పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇన్‌చార్జి దైద రవీందర్ మాట్లాడుతూ అభివృద్ధిపై ఎమ్మెల్యే గాడిదకు సున్నం వేసి రేసుగుర్రం అని చెప్పుకుంటూ తిరుగుతన్న ఎమ్మెల్యే అని విమర్శించారు. దళితబంధు అని , ఇతర పథకాల పేర్లు చెప్పుకుంటూ దళితులను మోసం చేస్తున్న పార్టీ బిఆర్ఎస్ అని,నిరుద్యోగుకు ఉద్యోగాలు ఇప్పించలేని అసమర్థ ప్రభుత్వం బిఆర్ఎస్ అని ప్రజలకు వివరిస్తూ పాదయాత్ర నిర్వహించారు. ఈకార్యక్రమంలో దైద రవీందర్‌తోపాటు కాంగ్రెస్‌పార్టీ కౌన్సిలర్లు గాజుల సుకన్య శ్రీనివాస్, దైద స్వప్న, యూత్ కాంగ్రెస్ నకిరేకల్ నియోజకవర్గ అధ్యక్షుడు ముద్దం విజయ్, చెనగోని రాజశేఖర్‌గౌడ్, నర్సింగ్ మహేష్‌గౌడ్, వంటెపాక సతీష్,చెరుపల్లి సైదులు,వంటెపాక నక్షత్, పశుపతి, రఘుపతి, సాయి, పందిరి సతీష్, వెంకటేష్, దైద సురేష్, నాగరాజు, మహేష్ , మధు భారీఎత్తున మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

డిండి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల వైద్యాధికారిణి డాక్టర్ శైలి పేర్కొన్నారు. గురువారం మండలకేంద్రంలోని స్త్రీశక్తి ఉపాధిహామీలో గత 22 రోజులుగా జరుగుతున్న కంటి వెలుగు కేంద్రాన్ని ఆమె పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడతూ కంటిచూపు సమస్యతో బాధపడేవారు పరీక్షలు చేయించుకుని ప్రభుత్వం అందించే ఉచిత కంటి అద్దాలను పొందవచ్చునని తెలిపారు.ప్రజల ఆరోగ్యంపై దృష్టి పెట్టిన ప్రభుత్వం ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలనే లక్ష్యంతో అత్యాధునిక పరికరాలను సమకూర్చి మెరుగైన వైద్యం అందిస్తున్నారని,పేదవారు తమతమ పనులలో నిమగ్నమై తమ కంటి సమస్యలను పరిష్కరించుకోవడంలో నిర్లక్ష్యం వహిస్తున్న పరిస్థితిని గమనించిన ప్రభుత్వం ప్రజలవద్దకే వెళ్లి కంటిపరీక్షలు నిర్వహించి వారి కంటి సమస్యలను పరిష్కరించడంతోపాటు అవసరమైన మందులు, కంటిఅద్దాలు అందించాలనే ఉద్దేశ్యంతో కంటివెలుగు కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు.100రోజులుపాటు నిర్వహించనున్న ఈకంట వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈనెల 15వ తేదీ తర్వాత బొగ్గులదోనలో కంటి వెలుగు శిబిరాన్ని ఏర్పాటుచేయన్నుట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపిటిసి బూషిపాక వెంకటయ్య, పిహెచ్‌సి సిబ్బంది రుక్సానా,ఆశా కార్యకర్తలు సరిత, జ్యోతి పాల్గొన్నారు.

బకాయిలు చెల్లించాలని మున్సిపల్ కార్మికుల నిరసన

కాగజ్‌నగర్‌టౌన్,ప్రభాతవార్త :

పెండింగ్‌లో ఉన్న నాలుగు నెలల వేతన బకాయిలు, ఈఎస్ఐ, పీఎఫ్ చెల్లించాలని కోరుతూ రెండు రోజుల నుండి మున్సిపల్ కార్మికులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలుపుతూ పనులకు హాజరవుతున్నారు.

జన్ను మార్పిడి ఆహార పంటలను అడ్డుకుందాం

నకిరేకల్, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

జీవకోటి మనుగడకు ముప్పు కలిగించే జన్ను మార్పిడి ఆహారపంటలను నిలువరించాలని గురువారం నకిరేకల్ పట్టణంలో జరిగిన పర్యావరణ పరిరక్షణ వేదిక, జన విజ్ఞాన వేదిక తెలంగాణ నిర్వహించిన చర్చాగోష్టిలో జన విజ్ఞాన వేదిక తెలంగాణ రాష్ట్ర కమిటీ సబ్యుడు కనుకుంట్ల విద్యాసాగర్ రెడ్డి డిమాండ్‌చేశారు. ఈ చర్చాగోష్ఠిని నకిరేకల్ మున్సిపాలిటీ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ ప్రారంభిస్తూ జెవివి రూపొందించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జన్నుమార్పిడి పంటలను నిలువరించే బాధ్యత ప్రభుత్వానిదే అని తెలిపారు.జాతీయ సురక్షిత ఆహారదినం- ఫిబ్రవరి 9, 2023 సందర్భంగా నిర్వహించిన సదస్సులో జన్ను మార్పిడి ఆహారపంటలు-ప్రమాదాలు అనే అంశానికి వక్తగా నకిరేకల్ క్లస్టర్ ఉద్యానవన అధికారి రావుల విద్యాసాగర్ హాజరయ్యారు.ఈగోష్ఠిలో పపవే అధ్యక్షులు బిజినేపల్లి శ్రీనివాసరావు,జెవివి నకిరేకల్ బాధ్యులు ఆర్.రఘు,వంటెపాక నగేష్, పి.దామోదర్, జెవివి సమతా విభాగం కన్వీనర్ కె.కోకిల,శ్రీలత,మున్సిపాలిటీ పర్యావరణ ఇంజనీరు నాగరాజు, ప్రశాంత్ అన్నివర్గాల పౌరులు,ప్రజాసంఘాల ప్రతినిధులు, రైతులు,టీచర్లు, రైతుసంఘాల, ప్రజా సంఘాల ప్రతినిధులు, పర్యావరణ వేత్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌పార్టీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యం

కట్టంగూర్, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

మండలంలోని భాస్కర్ల బావి, పిట్టంపల్లి,ఇస్మాయిల్ పల్లి గ్రామాల్లో గురువారం కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో హాత్‌సే హాత్ జోడో యాత్రలో భాగంగా రాజీవ్‌గాంధీ చేపట్టిన యాత్రకు మద్దతుగా ఇంటింటా ప్రచారం నిర్వహించారు.ఈసందర్భంగా జోడోయాత్ర ముఖ్య ఉద్దేశాన్ని ప్రజలకు చేరవేస్తూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి కొండేటి మల్లయ్య, టిపిసిసి ప్రతినిధి సుంకరబోయిన నరసింహయాదవ్, మాజీ పిఎసిఎస్ చైర్మన్ చెవుగోని సాయిలు, మాజీ సర్పంచి మాజీ గౌర.నరసింహ,మాజీ వైస్ ఎంపీపీ మహేశ్వరం నగేష్, మాజీ ఎంపీటీసీ అమరోజు నరసింహ, ఓబీసీ సెల్ మండల అధ్యక్షులు బొడ్డుపల్లి సైదులు, ముక్కామలశేఖర్,కక్కిరేణి సైదులు, పుల్కరం శ్రీను, దెందె శ్రీను, పల్నాటి వెంకటరెడ్డి,గాదెపాక మధు, కత్తుల. హరి,సురేష్, రాజు, రాములు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

వైద్యుడిని సన్మానించిన కాంగ్రెస్ బృందం

రాజాపేట, ప్రభాతవార్త :

రాజాపేట మండల కేంద్రంలో ప్రాథమిక ఆసుపత్రి జాతీయ స్థాయి ఉత్తమ ఆసుపత్రిగా గుర్తింపు పొందగా డాక్టర్ భరత్‌కుమార్‌ని కాంగ్రెస్ పార్టీ పక్షాన గురువారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేందర్‌గౌడ్, మాజీ పార్టీ అధ్యక్షులు మంచాల వీరేశం, ఐరన్న వీన్‌కుమార్ తదితరులు సన్మానించారు.

పెట్రోల్ బాటిల్‌తో తహసిల్దార్ కార్యాలయం ముందు రైతు ధర్నా

యాదగిరిగుట్ట ప్రభాతవార్త :

యాదాద్రి భువనరిగి జిల్లా యాదగిరి గుట్ట మండల పరిధిలో గల దాతర్‌పల్లి గ్రామపరిధిలో గల 86,87,88 సర్వే నెంబర్లు గల 5 ఎకరాల 20 గుంటల భూమిని హైద్రాబాద్‌కు చెందిన శ్రీకాంత్ గ్రామస్తులతో కలిసి తమ భూమిని 1.9 గంటల భూమిని సమాచారం ఇవ్వకుండా పాస్‌బుక్‌లో తొలగించి వేరే వాళ్ళకు చేయడం జరిగిందని ఆరోపిస్తూ గురువారం యాదగిరి గుట్ట తహసిల్దార్ కార్యాలయం ముందు పెట్రోల్ బాటిల్‌తో న్యాయం చేయాలని మేకల భిక్షపతి కుటుంబసభ్యులు ధర్నా చేపట్టారు.

బెల్లంపల్లిలో గడప గడపకు కాంగ్రెస్ పాదయాత్ర

బెల్లంపల్లి, ప్రభాతవార్త

బెల్లంపల్లి నియోజకవర్గం హాత్ సే హాత్ జోడో యాత్ర గడపగడపకు కాంగ్రెస్ పార్టీ ఎఐసిసి,టిపిసిసి పిలుపు మెరకు ఎఐసిసి సభ్యులు మాజీ మంత్రి గడ్డం వినోద్ ఆదేశాల మేరకు గురువారం 4వ రోజున భారత్ జోడో యాత్రకు అనుసంధానంగా పట్టణ అధ్యక్షుడు కంకటి శ్రీనివాస్ అధ్యక్షతన బెల్లంపల్లి పట్టణ కేంద్రంలో గడప గడపకు కాంగ్రెస్ పార్టీ పట్టణంలోని 5వ వార్డు నెంబర్ 2ఇంక్లైన్‌లో గడపగడపకు తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ సిద్దాంతాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలు వివరిస్తూ ముందుకుసాగడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బస్తీల్లో చాలా మందికి పింఛన్లు రావడం లేదని ప్రభుత్వ ఉద్యోగులకు సమయానికి జీతాలు ఇవ్వలేదని అక్కడున్న ప్రజలు వాపోయారని అలాగే నిత్యవసర వస్తువుల సరుకుల ధరలు విపరీతంగా పెరిగాయని, గ్యాస్ పేద ప్రజలకు భారంగా మారిందని, కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇచ్చిన ఇందిరమ్మ ఇళ్లే తప్ప ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు రాలేదని నాయకులు తెలియజేయడం జరిగింది. ఈ సమస్యలు పరిష్కరించాలంటే మళ్ళీ కాంగ్రెస్ ప్రభుత్వం రావాలని ప్రజలందరు కోరుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు బెల్లంపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ చిలుముల శంకర్, మాజీ మున్సిపల్ చైర్మన్ మత్తమారి సూరిబాబు, కౌన్సిలర్ విజయతిరుమల, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నయీమ్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బండి ప్రభాకర్, డిసిపి సభ్యులు ముచ్చర్ల మల్లయ్య, ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ మల్లారపు చిన్నరాజం, రాష్ట్ర మహిళ ప్రధాన కార్యదర్శి రొడ్డ శారద, ఎన్ఎస్‌యుఐ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు ఆదర్శ్ వర్ధన్ రాజు, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ మాజీ అధ్యక్షుడు ఎనగందుల వెంకటేష్, యూత్ కాంగ్రెస్, కాంగ్రెస్ పార్టీ అన్ని అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమిపూజ

కథలాపూర్, ప్రభాతవార్త

మండలంలోని భూషణ్‌రావుపేట్ గ్రామంలో ఎమె ల్యే చెన్నమనేని రమేష్‌బాబు సహకారంతో పలు కాలనీల్లో ఈజీఎస్ కింద రూ. 70లక్షలతో సీసీరోడ్లు మంజూరీ కాగా, వాటి నిర్మాణ పనులకు రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ చైర్మెన్ లోక బాపురెడ్డి భూమిపూజ గురువారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కూన సులోచనశ్రీనివాస్, ఎంపీటీసీ కొండ ఆంజనేయులు, ఊట్‌పల్లి సర్పంచ్ గజ్జెల స్వామి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు శంకర్, ఏజీబీ మహేందర్, నాయకులు మహేందర్, రామకృష్ణ, గంగారెడ్డి, జనార్ధన్, శ్రీనివాస్, శేఖర్‌రెడ్డి, శ్రీపాల్‌రెడ్డి, అభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

నీడ లేని నిరుపేదలకు ఇండ్లెక్కడ...?

గుండాల, ప్రభాతవార్త :

గుడిసె లేని గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు డబుల్‌బెడ్‌రూం ఇండ్లు నిర్మిస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని పీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య డిమాండ్ చేశారు. గురవారం ఆయన పాదయాత్రలో భాగంగా మండలంలోని రామన్నపల్లి, సుద్దాల, ఉచ్చుబావి గ్రామాలలో పాదయాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభల్లో ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ .. గుడిసె గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు ఇందిరమ్మ పథకంలో అనేక మంది లబ్ధిదారులకు ఇండ్లు మంజూరు చేస్తే బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఎనిమిదేండ్లు గడిచిపోతున్నా ఏ ఒక్క పేదవాడికి ఇండ్లు నిర్మించిన దాఖలాలు లేవని ఆయన విమర్శించారు. దళితుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద పీట వేసిందని, ఓట్ల రాజకీయం కోసం బిఆర్ఎస్ నేతలు మభ్య పెడుతున్నారని, అటువంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని దళిత కుటుంబాలకు పిలుపునిచ్చారు. ఏక కాలంలో ఋణమాఫీ చేసి అర్హులైన వారందరికి రేషన్‌కార్డులు, పెన్షన్‌లు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

అప్రకట్ట విద్యుత్ కోతలను ఎత్తివేయకపోతే త్వరలోనే కాంగ్రెస్ పార్టీ శ్రేణుల సారధ్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. పాదయాత్ర నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు అడుగడుగునా వివిధ గ్రామాలలో అపూర్వ స్వాగతం పలకడంతో మంగళహారతులతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు అండెం సంజీవరెడ్డి, మాజీ ఎంపీపీ ద్యాప కృష్ణారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ లింగాల భిక్షం, వైస్ చైర్మన్ పీ.యాదలక్ష్మి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వీరసరపు యాదగిరిగౌడ్, నాయకులు పోలుగొండ యాదగిరి, కుమ్మరికుంట్ల రాజారత్నం, ఏలూరి రాంరెడ్డి, పొన్నానరేష్, కేమిడి అనితా రవికుమార్, ఊట్ల భిక్షం, ఊట్ల పాండవి, దాపోలు అశోక్, యాదగిరి చారి, దంతూరి మల్లయ్య, పొన్నగాని నారాయణ, జక్కుల రాములు, సింగారం నర్సింహా, కారుపోతుల లింగస్వామి, డా.యాదగిరి, బత్తిని రవి, తుమ్మలపల్లి మధు, ఎన్.యాదయ్య, సోమనర్సయ్య, కృష్ణబోయిన రాములు, వీరస్వామి, ఊడెపు కుమార్, పాలడుగు చిన్న ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.

లింగన్న... వెళ్లొస్తాం...

ముగిసిన పెద్దగట్టు జాతర

సూర్యాపేట, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:

గత ఐదు రోజులుగా జరుగుతున్న శ్రీ లింగమంతుల స్వామి పెద్దగట్టు జాతర 5వ రోజు గురువారం ముగిసింది. చివరి రోజు కూడా భక్తులు తండోపతండాలుగా తరలివచ్చారు. సాయంత్రం వరకు భక్తులు రాగా అనంతరం జన ప్రవాహం కొనసాగింది. రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ సలహాలు సూచనలతో జిల్లా అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తం అవుతూ ముందస్తు ప్రణాళికలను రూపొందించి జాతరను విజవంతం చేశారు. జాతరకు వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిత్యం పర్యవేక్షిస్తూ సహాయక చర్యలు చేపడుతూ భక్తులు ప్రశాంత వాతావరణంలో స్వామివారిని దర్శించుకునేలా అధికార యంత్రాంగం చర్యలు తీసుకున్నారు. జాతరను విజయవంతం చేసి అధికారులకు, సిబ్బందికి జిల్లా కలెక్టర్ అభినందించారు. అనంతరం హుండీ లెక్కింపులో ఇప్పటివరకు 24,65,700 రూపాయలు లెక్కింపు జరిగింది. ఇంకా కాయిన్స్ లెక్కబెట్టవలసి ఉంది కావున పూర్తి వివరాలు కాయిన్స్ లెక్కపెట్టిన తర్వాత ఇవ్వబడుతుందని ఈఓ తెలిపారు.

ప్రజల ప్రాణాలను హరించే ఫార్మా కంపెనీలను అడ్డుకుందాం

అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశంలో పిలుపు

మునుగోడు, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

మండలంలోని కిష్టాపురం గ్రామంలో ఏర్పాటు చేయనున్న ఫార్మా కంపెనీ ఏర్పాటు కారణంగా ఈ ప్రాంత ప్రజలు అనారోగ్యానికి గురవడంతో పాటు వ్యవసాయ పంటలు పూర్తిగా దెబ్బతినే ప్రమాదం ఉందని, ఫార్మా కంపెనీలను అడ్డుకునే భాద్యత ఈ ప్రాంత ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకుల భాద్యతని సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం పేర్కొన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. మండలానికి పైభాగంలో ఉన్న కిష్టాపురంలో ఫార్మా కంపెనీ ఏర్పాటు చేయడం మూలంగా మండలంలోని ఇప్పర్తి, కోతులారం, గుజ్జ, పలివెల, చీకటిమామిడి, ఎల్గలగూడెం, రావిగూడెం, జక్కలవారిగూడెం, మునుగోడు, దుబ్బగాలువ, కొరటికల్, తాళ్లవెల్లంల, కచలపురం, ఊకొండి, సింగారం, పులిపలుపులు, కల్వలపల్లి, గూడపూర్ గ్రామాల్లో తాగునీటి వసతులు పూర్తిగా దెబ్బతింటాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఫార్మా కంపెనీ అనుమతులు రద్దు అయ్యేంత వరకు పోరాటానికి సిద్దమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఎంపిపి కర్నాటి స్వామి యాదవ్ మాట్లాడుతూ ఫార్మా కంపెనీ ఏర్పాటుతో మునుగోడు మండలం కాలుష్య కోరల్లోకి వెళ్లే ప్రమాదం ఉందని,

పార్టీలకతీతంగా అడ్డుకునేందుకు సిద్దం కావాలని కోరారు. ఈ నెల 16న మునుగోడులో చేపట్టనున్న ఫార్మా కంపెనీ వ్యతిరేక ధర్నాలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ సమావేశంలో మాజీ జడ్పీటీసి జాజుల అంజయ్య, అఖిలపక్ష నాయకులు చాపల మారయ్య, అంజయ్య, తాటికొండ సైదులు, సర్పంచ్‌లు మిర్యాల వెంకన్న, జక్కలి శ్రీను, గుర్రం సత్యం, గుర్రాల పరమేష్, ఎంపిటిసిలు బీమనపల్లి సైదులు, బొల్గూరి లింగయ్య, జాల వెంకన్న, శరత్‌బాబు, పోలగోని సైదులు, యాదయ్య, గురిజా రామచంద్రం, యాదవరెడ్డి, రామచంద్రం, సత్యనారాయణ, పులకరం సైదులు, వెంకటేశ్వర్లు, చాపల శ్రీను, కైలాస్, అనగంటి కృష్ణ, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

మేళ్ళచెరువు జాతర ఏర్పాట్లను పరిశీలించిన డిఎస్‌పి వెంకటరెడ్డి

మేళ్ళచెరువు ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామి ఆలయంలో జరుగు మహా శివరాత్రి ఐదు రో జుల తిరునాళ్ల జాతర, కళ్యాణ మహోత్సవముల ఏర్పాట్లను గురువారం డిఎస్‌పి వెంకటరెడ్డి పరిశీలించారు. తొలుత శ్రీస్వయంభు శివలింగమును దర్శించుకొని పంచామృతాభిషేకములో పాల్గొన్నారు. తదుపరి కూ ్యలైన్లు, బారికే డ్లు, ఎద్దుల పందేములు నిర్వహించే ఏరా ్పట్లు, రాష్ట్రస్థాయి ఆటల పోటీల ఏర్పాట్లు, 10 లైటింగ్ ప్రభల,సాంస్కృ తిక కార్యక్రమాల ఏర్పాట్లను, వాహన పార్కింగ్‌ల ఏర్పాట్లను, దుకాణముల ఏర్పాట్లను పరిశీలించారు. ఈనెల 18 నుండి ఐదు రోజులపాటు జరుగు తిరునాళ్ల జాతర కార్యక్రమాలు భక్తి శ్రద్ధలతో ప్రశాంతంగా జరగాలని అన్నారు. ఈ కార్యక్రమాలలో సిఐ దుర్గాప్రసాద్, ఎస్‌ఐ సురేష్‌యాదవ్, కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి, పందిళ్ల పల్లి శంకరరెడ్డి, వర్రా వెంకటరెడ్డి, కొంకపాక వెంకటేశ్వరశర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, కూన్‌రెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సింహారెడ్డి, జాతర కమిటిల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆత్మవిశ్వాసం ఎక్కువ

- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

హుజూర్‌నగర్ ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

గ్రామాలలో ఉండే విద్యార్థులకు ఆత్మ విశా ్వసం ఎక్కువగా ఉంటుందని హుజూర్‌నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. గురువారం నియోజకవర్గ ప్రభుత్వ గురుకులాల, మోడల్, కస్తూరా ్బ కళాశాలలకు చెందిన 200మంది ఇంటర్ ద్వితీయ సంవత్సరం, డిగ్రీ విద్యార్థినీ విద్యార్థు ్లకు హైద్రాబాద్‌లో తెలంగాణ ప్రభుత్వం వినూత్నంగాఏర్పాటు చేసిన టి- హబ్ పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌పై అవగాహన కోసం ఒకరోజు విజ్ఞాన పర్యటనకు తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఎమె ్మల్యే సైదిరెడ్డి విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. ప్రపంచంలోని అగ్రగామి దేశాల లో ప్రదాన సంస్థలైన గూగుల్, మై క్రోసాఫ్ట్, వంటి కంపెనీలలో పని చేస్తున్న వారంతా మన ఇండియావారేనని అన్నారు. ఆసక్తి కలిగిన వారికి అన్ని విధాలుగా సహకరించేందుకు తెలంగాణ ప్రభుత్వం అవకాశం కల్పిస్తుందన్నారు. విద్యార్థులు భవిష్యత్‌లో ఏ విధంగా ముందుకు సాగాలో ముందు నుంచే ప్రణాళికను తయారు చేసుకోవాలనిసూచించారు.

సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా

ఆత్మకూరు (ఎం), ప్రభాతవార్త :

తెలంగాణరాష్ట్ర రైతు సంఘం పిలుపు మేరకు మండల కేంద్రంలో సీపీఐ ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం ముందు గురువారం ధర్నా నిర్వహించారు. జిల్లా సీపీఐ కార్యవర్గ సభ్యులు ఉప్పలముత్యాలు మాట్లాడుతూ .. రైతులు పండించిన పత్తికి క్వింటాకు రూ.15వేలు మద్దతు ధర ఇవ్వాలని, వరికి రూ.2500లు మద్దతు ధర ఇవ్వాలని ప్రభుత్వాన్నిడిమాండ్ చేశారు. రైతులకు ఋణమాఫీని ఒకే దఫాలో లక్ష వరకు ఋణమాఫీ చేయాలని కోరారు. ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలని కోరారు. రైతు సంఘం జిల్లా నాయకులు దయాకర్‌రెడ్డి, మండల అధ్యక్షులు యాస పిచ్చిరెడ్డి, నాయకులు సుల్తా పురుషోత్తం,వెంకటేష్, రామచంద్రం, ఐలయ్య, యాదయ్య, అంబోతు రాములు, వెంకటేష్, దత్తాద్రి, ఉన్నారు.